శ్రీలేఖ సాహితి

కోవెల సుప్రసన్నాచార్యులు
– వాఙ్మయ జీవిత సూచిక

టి. శ్రీరంగస్వామి



కోవెల సుప్రసన్నాచార్యులు
- వాఙ్మయ జీవిత సూచిక

టి. శ్రీరంగస్వామి

శ్రీలేఖ సాహితి
5-11-481 విద్యారణ్యపురి
వరంగల్లు - 506009

1991

కోవెల సుప్రసన్నాచార్యులు
వాఙ్మయ జీవిత సూచిక-

టి. శ్రీరంగస్వామి

హక్కులు : రచయితవి

ప్రచురణ : 16

విజయదశమి ప్రజోత్పత్తి 1991 అక్టోబర్

ముఖచిత్ర అక్షరాలు 'ప్రస్వాజి'

వెల రూ. 15-00

ప్రతులకు :

విశాలాంధ్ర బుక్ హౌస్
హైదరాబాద్, హన్మకొండ, విజయవాడ
అనంతపురం, వైజాగ్, తిరుపతి, కాకినాడ

ముద్రణ :

నటరాజ్ ప్రింటర్స్, కాశిబుగ్గ, వరంగల్.

శ్రీలేఖ సాహితి
శ్రీ
వరంగల్-9

మీతో మరొకసారి....

మా సంస్థ పక్షాన సదస్సులను, ఔత్సాహికులకు ప్రోత్సాహంను కల్పించడమే కాకుండా పుస్తక ప్రచురణలో తన వంతుగా పాత్రంతో 16వ పుస్తకాన్ని అందిస్తున్నాం. ఆ పుస్తకాలతో కొన్ని ఎన్నదగినవని సాహితీ వేత్తలు భావించారు. శ్రీ జి. దామోదర్‌గారి "ద టు జంటిల్‌మెన్ ఆఫ్ వెరోనా", అలాగే శ్రీ టి. శ్రీరంగస్వామిగారి "వరంగల్లు జిల్లా రచయితల వాఙ్మయ జీవిత సూచిక", ఏకశిల వైతాళికులు" వ్యాస సంకలనం మొదలగు వాటిని చెప్పుకొనవచ్చును. 16వ ప్ర ప్రచురణగా వస్తున్న ఆచార్య 'కోవెల సుప్రసన్నాచార్యులు-వాఙ్మయ జీవిత సూచిక". మా ఈ ప్రచురణల్లో కొన్ని పుస్తకాలు సాహిత్య చరిత్ర పరిశోధకులకు మూలపు ఆకరములుగా నిలుస్తాయి అని నిర్మోహమాటంగా చెప్పవచ్చును.

వాఙ్మయ జీవిత సూచికలకు వస్తే ఇంతవరకు వచ్చినవి అన్నీ కాకతీయ, ఉస్మానియా, హైద్రాబాదు కేంద్ర విశ్వవిద్యాలయాల పరిశోధనల రూపంగా వచ్చినవే. మా శ్రీలేఖ సాహితి నుండి వచ్చినవి మాత్రం విశ్వ విద్యాలయేతర పరిధి నుండి వచ్చినవి. అంటే ఒక విధంగా గురువు లేని విద్యలాంటివన్నమాట. అలా అనుకున్నప్పుడు వీటిల్లో దోషాలుండవచ్చును.

ఇంతవరకు సిద్ధమయిన వాఙ్మయ సూచికలు:

కాకతీయ విశ్వవిద్యాలయం

1. విశ్వనాథ వాఙ్మయ జీవిత సూచిక — 1977
   (విమర్శిని) కేతవరపు రామకోటిశాస్త్రి & కోవెల సుప్రసన్నాచార్యులు
2. పోతన వాఙ్మయ సూచిక - కాత్యాయనీ విద్మహే 1979 (విమర్శిని)
3. రాయప్రోలు వాఙ్మయ జీవిత సూచిక - కాత్యాయనీ విద్మహే 1982
4. బుచ్చిబాబు వాఙ్మయ సూచిక - కాత్యాయనీ విద్మహే 1983

5. కొడవటిగంటి కుటుంబరావు వాఙ్మయ జీవిత సూచిక
— కాత్యాయనీ విద్మహే 1986

6. వడ్డాది సుబ్బరాయ కవి–వాఙ్మయ సూచి — అముద్రితం

7. జనమంచి శేషాద్రి శర్మ వాఙ్మయ సూచి — అముద్రితం

8. నాటక వాఙ్మయ సూచి — అముద్రితం

9. భావ కవిత్వ విమర్శ వాఙ్మయ సూచి – డి. విశ్వపతి అముద్రితం

10. మహిళాభ్యుదయోద్యమ వాఙ్మయ పరిచయం – వాసిరెడ్డి కృష్ణారావు
1989

కేంద్ర విశ్వవిద్యాలయము, హైదరాబాదు

1. విడుదల వేంకట్రావు వాఙ్మయ సూచి – యస్. వెంకట్రావు

2. దివాకర్ల వేంకటావధాని వాఙ్మయ సూచి – వి. శ్యామల

ఉస్మానియా విశ్వ విద్యాలయము, హైదరాబాదు

1. వేటూరి ప్రభాకరశాస్త్రి వాఙ్మయ సూచి – మసన చెన్నప్ప

2. మానవల్లి రామకృష్ణ కవి వాఙ్మయ సూచి —

ఇతరములు

1. కరీంనగర్ జిల్లా రచయితల చరిత్ర – మలయశ్రీ 1981
(చరిత్ర అన్నప్పటికిని సూచికలానే ఉంది)

2. వరంగల్లు జిల్లా రచయితల వాఙ్మయ జీవిత సూచిక —
టి. శ్రీరంగస్వామి 1987

3. దేవులపల్లి రామానుజరావు – ఒక రేఖా చిత్రం–టి. శ్రీరంగస్వామి '91

4. కోవెల సుప్రసన్నాచార్యుల వాఙ్మయ జీవిత సూచిక –
టి. శ్రీరంగస్వామి 1991

కాకతీయ విశ్వవిద్యాలయము :

1) చిలకమర్తి వాఙ్మయ జీవిత సూచిక - ఎస్. యాదగిరి 1979

2) డా॥ బూర్గుల రామకృష్ణారావు వాఙ్మయ జీవిత విశేషాలు - యం. నాగభూషణరావు 1983

3) మునిమాణిక్యం నరసింహారావు వాఙ్మయ జీవిత సూచిక - డి. విమలాబాయి 1981

4) కాళ్ళకూరి నారాయణరావు వాఙ్మయ జీవిత సూచిక - వేమూరి శ్రీనివాసమూర్తి 1987

5) నోరి నరసింహశాస్త్రి వాఙ్మయ జీవిత సూచిక- పి. సుమతీదేవి 1981

శ్రీలేఖసాహితి పరిశ్రమిస్తున్న మార్గంలో "స్నేహం నీడనిచ్చే చెట్టు లాంటిది" అన్న నానుడికి తోడ్పడుతున్న మిత్రులందరికీ మా ధన్యవాదాలు. ఈ పుస్తకానికి ముందు మాట అందించిన ఆత్మీయులు శ్రీ ముదిగొండ వీరభద్రయ్య గారికి, ముఖ చిత్రంనకు అక్షరాలు వ్రాసిచ్చిన మిత్రులు శ్రీ 'ప్రస్యాజి' గారికి మా కృతజ్ఞతలు.

ఈ వాఙ్మయ సూచిక శ్రీ సుప్రసన్నాచార్యులుగారు కావించిన సాహిత్య సృష్టిని, ఆయనను ఆయన సృజనాశక్తిని గురించి ఇతరులు చెప్పిన విషయాలు ఆయన సాహిత్య పరమార్థతత్వముతో సమన్వయించినప్పుడు ఆయన సాహితీ వ్యక్తిత్వం ప్రస్ఫుటం కాగలదనే నమ్మకంతో ఈ కృతిని ఈ విధంగా రూపొందించినారు టి. శ్రీరంగస్వామిగారు.

మా గత పుస్తకాలవలెనే ఓరుగల్లు సాహిత్య వైభవంను మరికొంత అయినా పాఠకులకు అందిస్తుందని, ఇది భావి పరిశోధకులకు కొంతైనా ఉపకరిస్తుందనే నమ్మకముతో-

యస్. శ్రీనివాసస్వామి
అధ్యక్షులు
"శ్రీలేఖ సాహితి"

ప్రజోత్పత్తి విజయదశమి
16-10-91

మా ప్రచురణలు

1. శ్రీరామ శతకము– శ్రీ టి. రామానుజస్వామి రూ. 10–00
2. కవితాగానం– శ్రీమతి టి. ఇందిరా చిరంజీవి రూ. 3–00
3. ద టు జెంటిల్‌మెన్ ఆఫ్ వెరోనా– డా॥ జి. దామోదర్ (తెలుగు అనువాదం) రూ. 12–00
4. వేణుతరంగాలు– యల్. వేణుగోపాలరావు రూ. 5–00
5. ప్రభవ (కవితా సంకలనం)– శ్రీ టి. శ్రీరంగస్వామి (సంపాదకత్వం) ఒక సహృదయం
6. వరంగల్లు జిల్లా రచయితల వాఙ్మయ జీవిత సూచిక శ్రీ టి. శ్రీరంగస్వామి రూ. 15–00
7. కవితావనం – శ్రీమతి టి. ఇందిరా చిరంజీవి రూ. 6–00
8. జన్మభూమిసిరులు – పల్లెసీను రూ. 6–00
9. జీవనరాగాలు – శ్రీ యల్. వేణుగోపాల రావు రూ. 10–00
10. శుక్ల (కవితా సంకలనం) – శ్రీ టి. శ్రీరంగస్వామి (సంపాదకత్వం) రూ. 5–00
11. ఎమ్మెస్సార్ కథలు – శ్రీ యం. సుబ్బారావు రూ. 9–00
12. ప్రమోదూత (కవితా సంకలనం) శ్రీ టి. శ్రీరంగస్వామి (సంపాదకత్వం) రూ. 6–00
13. న్యాయం (శతకం) – శ్రీ యం. సుబ్బారావు రూ. 3–00
14. ఏకశిల వైతాళికులు (వ్యాస సంకలనం) శ్రీ టి. శ్రీరంగస్వామి (సంపాదకత్వం) రూ. 30–00
15. ప్రజోత్పత్తి (కవితా సంకలనం) – శ్రీ టి. శ్రీరంగస్వామి (సంపాదకత్వం) రూ. 6–00
16. కోవెల సుప్రసన్నాచార్యుల–వాఙ్మయ జీవిత సూచిక రూ. 15–00 శ్రీ టి. శ్రీరంగస్వామి

కొసరు

శ్రీ టి. శ్రీరంగస్వామి గారి పరిశీలనా ఫలితంగా సిద్ధమైన ఈ కోవెల సుప్రసన్నాచార్యులు—వాఙ్మయ జీవిత సూచిక' చిన్న పుస్తకం భావి పరిశోధకులకు ఎంతగానో పనికి వస్తుంది. ఇంకా తెలుగు పరిశోధకులకు సౌకర్యాన్ని కల్గించే ఇలాంటి పుస్తకాల కొఱత తీరవలసే ఉన్నది. ఆచార్య సుప్రసన్న గారు తమ సాహిత్య కృషిలో అనేక నూతన విషయాలను ప్రతిపాదించారు. కొన్నిటిని తమ పరిశోధక విద్యార్థులచేత ప్రతిపాదింప జేశారు. వేయిపడగలు చివరకు మిగిలేది, మాలపల్లి వంటి మహా గ్రంథాలమీద వారు సాధించిన అధికారం చాలా గొప్పది. శతాంకుర కావ్యం మన తెలుగు సాహిత్యలోకంలో వచ్చిన గొప్ప ఆధ్యాత్మిక వచన కావ్యం. ఈ కావ్యాన్ని కూడా ఒక పరిశీలన గ్రంథంగా తీసికొని నావద్ద ఒక పరిశోధక విద్యార్థి యం.ఫిల్. పట్టాన్ని పొందాడు. ఇంకా అనేక అంశాలు ఈ కావ్యంలో పరిశీలించాల్సి ఉన్నది.

టి. శ్రీరంగస్వామిగారు ఈ గ్రంథంలో కేవలం సుప్రసన్నగారి గ్రంథాల పట్టికకే పరిమితం కాకుండా సుప్రసన్నగారి కావ్యాలపై చిరు సమీక్షను కూడా చేయడం ముదావహం.

ఐతే ఇలాంటి గ్రంథాలు భావి పరిశోధకులకు పనికి వస్తాయి. కాబట్టి అవసరమైన సమాచారం తప్పనిసరిగా ఉండితీరాలి. ఒక వేళ ఆ సమాచారం దొరకక పోతే దొరకలేదని రాయాలి. ఒక వ్యాసం ఫలానా పత్రికలో అచ్చయిందన్నప్పుడు ఆ పత్రిక సంచిక సంపుటి తేదీలను ఇస్తేనే సౌకర్యం అలా ఇవ్వకపోతే రెఫరెన్సు విలువ ఆమేరకు తగ్గిపోతుంది. వ్యాసాలు ఉన్న శీర్షిక కింద 12, 13, 37 మొ॥నవి అలాంటివి. షష్టిపూర్తి సంచికల లాంటివైనా — వాటి ప్రచురణ తేదీలను ఇవ్వడంలోనే సౌకర్యం కలుగుతుంది. 84, 85, 86 సంఖ్యగల వ్యాసాలు ఎక్కడ అచ్చయినవో తెలుపలేదు. శ్రీరంగస్వామిగారి చిన్నచిన్న లోపాలు లేకుండా చూడవలసింది. అచ్చు తప్పులు కూడా ఇలాంటి గ్రంథాల్లో ఏమాత్రమూ ఉండ కూడదు.

అభివృద్ధి పొందిన ఇంగ్లాండ్, అమెరికాలవంటి దేశాల్లో నేషనల్ బిబ్లియోగ్రఫీలు దశాబ్దాల క్రితమే వచ్చి ఉండగా, అలాంటి కృషి మన వద్ద

జరుగక పోవడం దురదృష్టం. కేవలం ఒక 'వ్యాస సూచి' లాభం లేదని చెప్పవక్కరలేదు. ఇటీవల వరంగల్లు, హైదరాబాదు నుంచి వచ్చిన 5, 6 రచయితల గ్రంథ సూచికలు దీనికి ఆరంభం మాత్రమే. ఈ కృషిలో తన వంతు బాధ్యతను నెరవేర్చిన శ్రీరంగస్వామి గారిని మనసారా అభినందిస్తున్నాను. మలిముద్రణలో వ్యాసాలను విషయ ప్రధానంగా వర్గీకరించడమో లేక కాలరీత్యా ముందు వెనుకలను పాటించడమో చేయాలని సూచిస్తూ వ్యయ ప్రయాసల కోర్చి 'దబ్బురావి' 'పనికివచ్చే' ఈ (కోవెల సుప్రసన్నాచార్యులు-వాఙ్మయ సూచిక) అన్న పుస్తకాన్ని సిద్ధం చేసి ప్రచురించినందుకు మళ్ళీ ఒక సారి అభినందిస్తూ.

తేది- 5/9/91
హైదరాబాద్

మీ
ముదిగొండ వీరభద్రయ్య

"స్నేహమున్నచోట శ్రీ మృదు భావ ప
రిమళములు ఐక్య సిద్ధినొందు
ఊహ సేయవలయు సోహమ్మనన్వలె
జీవభావమపుడు చివురులెత్తు"

(అధునా పుట–30)

ఆచార్య కోవెల సుప్రసన్నాచార్యులుగారు ఎంత గంభీరుడో, అంత హాస్య ప్రసన్నుడు కూడా. ఈయనతో చనువున్న ప్రతివారికి స్వానుభవంగానే తెలుస్తుంది. ఆయన ఉన్ముఖత ఎంత తేలికయైన భావ చతురుడో, అంతః పుటలలోని భావ పరంపరలకు నిశితమైన ఒరవడిని కల్పించే తాత్వికుడు. వీరి కవిత్వములో, భావనానుశీలనంలో భారతీయ సాంప్రదాయమును, అరవిందుని తాత్త్వికతను, జిడ్డు కృష్ణమూర్తి భావనాత్మకతను, గాఢమైన అనుభూతిని జోడించి మనకు అందిస్తారు. ఆధునిక సాహిత్య రంగంలో లబ్ధ ప్రతిష్టులు సుప్రసన్న. అటు సంప్రదాయ మార్గంలోనూ, ఇటు నవ్య కవితా పథంలోనూ

కవిత్వం చెప్పి మెప్పించగలిగిన ప్రతిభావంతులు. అంతేకాదు - అటు ప్రాచీన కావ్యకళా రహస్యాల్ని ఆవిష్కరించటంలోనూ, ఇటు ఆధునిక కవిత్వ తత్వాన్ని వ్యాఖ్యానించడంలోనూ సమ్యక్ దృష్టి కల విమర్శకులు.

"ఒక జాతి కవిత్వం ఆ జాతి సమిష్టి చైతన్య పురోగమనానికి సూచిక. జీవితంలోని సుఖ దుఃఖాల నడుమ వాటి కతీతంగా సాక్షాత్కరించే తీయనివేళ కవిత - కవివేదనానుభవం వైయుక్తికం, సహృదయుని అనుభవం సామాజికం శబ్దానికి నియతమైన అర్థం, కవిత్వానికి అర్థం అనంత ముఖం - వ్యక్తి సమాజంగా, అతని మనస్సు సామాజిక చైతన్యంగా రూపొందుతుంది కవిత్వంలో" (చేతనావర్తం-2) ఇదీ నేను కవిత్వాన్ని గూర్చి అనుకునేది అంటారు సుప్రసన్న.

యువ నామ సంవత్సర ఫాల్గుణ కృష్ణ నవమి (17 మార్చి 1936) నాడు లక్ష్మీనరసమ్మ, వెంకటనర్సింహాచార్యులగార్లకు ప్రథమ సంతానంగా సుప్రసన్న జన్మించారు. ప్రముఖ పండితులు, సంస్కృత విద్వాంసులు అయిన శ్రీమాన్ కోయిల్ కందాడై రంగాచార్యులు గారు వీరి తాతగారు కాగా, బహుముఖ ప్రజ్ఞ గల శ్రీమాన్ తంయ్యాల లక్ష్మీనృసింహాచార్యులు గారు వీరి మాతామహులు. ఇద్దరు తాతగార్లు వీరికి సాహిత్యాధ్యయన గురువులైనారు. వీరికి ఎక్కువగా ఇంట్లో జరిగే సాహిత్య చర్చలు, సంస్కృత గోష్ఠులు, కాలక్షేపాలు అంతశ్చేతనంగా సాహిత్య పిపాసను కల్పించాయి. ఈయన సంస్కారాల సంపుటిలో తాతగార్ల ప్రభావాల్లో తంయ్యాల లక్ష్మీనృసింహాచార్యులగారిది అవ్యక్తంగానూ, కోయిల్‌కందాడై రంగాచార్యుల గారిది వ్యక్తంగానూ పనిచేసి ఉంటవి. దాదాపు 9, 10 సంవత్సరముల ప్రాయంలోనే కంద పద్యం వ్రాయడం ప్రారంభించినారు. భావాన్ని అనుకోవడం ఇలా ఉంటే బాగుంటుంది, ఇలా రాస్తే ఎలా ఉంటుంది. అని ఆలోచించి పద్యాలను వ్రాయడం చేసేవారు. ఈ చర్యకు శ్రీ సంపత్కుమారాచార్యులుగారు చేయూత. అయితే ఇందుకు ఎక్కువగా సహకరించింది వీరి తాతగార్లే. రజాకార్ల ఉద్యమంలో వీరి కుటుంబం కల్లెడకు వెళ్ళి 1947 ఆగస్టు నుండి 1948 జనవరి వరకు ఉన్నారు. కల్లెడలో శ్రీమద్రామాయణంపై తాతగారు, ఇతర పండితులు ఇచ్చే ఉపన్యాసాలు వినడం, రామాయణంపై అభిరుచి కలగడం, అందులోని అంశాలను అర్థం చేసుకోవడంనకు బీజం పడింది అంటారు.

ఇక్కడే వీరి యొక్క రచనలను, కవితాత్మను శ్రీ ప్రతాపం రాఘవాచార్యులుగారు చూసి ప్రోత్సాహించడమే కాకుండా, వ్రాసే పద్ధతిని, అందులోని కిటుకులను చెప్తూ, అందలో ఆసక్తిని కలిగించారు. ఈ ప్రోత్సాహం తోన్ని, బాల్యోత్సాహముతో అంగద రాయబారం / అంగద విజయం అను నాటకాన్ని, కొన్ని పద్యాలను కూడా రాయడం జరిగిందట కాని వాటి ప్రతులు ఈనాడు లేవు. ఈ సమయంలోనే తిరుపతి వేంకట కవులు మొదలగు వారిని తెలుసుకొనడం జరిగింది. 1948 జనవరిలో విజయవాడకు మకాం మార్చవలసి వచ్చింది. సంపత్కుమారాచార్యులుగారితో దూరంగా ఉండవలసి వచ్చింది. స్థలమార్పిడుల వలన, అయినప్పటికిని భావసంచలనంలోని వ్యక్తీకరణకు ఏమాత్రం ఇబ్బంది లేకుండానే పద్య రచన మాత్రం నడుస్తూనే ఉన్నది.

1948-49 ప్రాంతాలలో తిరిగి వరంగల్లుకు వచ్చాక ఎ.వి.వి. హైస్కూలులో 2వ ఫారం నందు చేరారు. ఆ సమయంలో దూబాటి వేంకటరమణాచార్యులుగారు అక్కడే పని చేస్తున్నారు. వీరికి క్లాసు టీచరుగా 7వ తరగతిలో హరి రాధాకృష్ణమూర్తి గారు ఉండేవారు. ఏ.వి.వి. హైస్కూలుకు శ్రీ యద్దనపూడి కోదండ రామశాస్త్రిగారు ప్రధానాచార్యులుగా రావడంతో స్కూలులో సాహితీ వాతావరణం పెరగడమే కాకుండా, "సుకృతి" అనే లిఖిత మాసపత్రిక ఒకటి వెలువడింది ఏప్రిల్ నెలలో ఈ పుస్తకంనకు ముఖ పత్రంగా కందుకూరి వీరేశలింగంగారి ఫోటోను వేసారు. "పరశురామ పంతుల లింగమూర్తి" గారి గురించి సుకృతిలో ఒక వ్యాసంను దూబాటి వేంకటరమణాచార్యులు గారు రాసారు. ఎ.వి.వి. హైస్కూలులో 'పోతన జయంతి ఉత్సవాలు, ఉుళ్ళో 'కాకతీయ కళా సమితి' ఉత్సవాలు జరిగేవి. ఆ ఉత్సవాలలోనే తొలిసారిగా వేదిక నుండి ఓ పద్యంను వినిపించారు. అందులో పొందిన అభినందనలు ఉత్సాహాన్ని రేకెత్తించినవి. 1950 సం॥లోనే చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారిపై పద్యం వ్రాయడం అందులో ఇంట్లోనేర్చుకున్న సంస్కృత ఛాయలు ప్రతిబింబించడం దానికి గుర్తింపు రావడం ఇంకాస్త ఊపువచ్చింది.

శ్రీ అరవిందులు 1950 డిసెంబరులో శరీరాన్ని విడిచిపెట్టడం, ఆంధ్రపత్రికలో వ్యాసం రావడం, చూడడం జరిగింది. 1950-51 ప్రాంతంలో భారతిలో వేలూరు శివరామశాస్త్రిగారు వరసగా ఆరేడు వ్యాసాలు అరవిందుల గురించి వ్రాసారు. వాటిని చదవడం వలన సుప్రసన్నగారి

ఆలోచనల్లో కొంత మార్పుకు దోహదం అయింది ఇందుకు తోడుగా ఊళ్ళోని ధార్మికచింతన, ఆచారవ్యవహారాలలో కూడా 'లిబరల్ అటిట్యూడ్' ఒక కారణం కాగా, మిత్రుల ఆలోచనలు ముఖ్యం అయినవి. అరవిందుల తత్త్వం తెలుసుకోవడం వలన సామాజిక చింతనకు క్రొత్త మూల్యాలను వెదుక్కోవడం. అందులో గడపడంనకు ఒక క్రొత్త మార్గం ఏర్పడింది.

విశ్వనాధ వేంకటేశ్వర్లు గారు 1951 సం॥లో ఎ.వి.వి. హైస్కూలు వచ్చారు, అప్పుడు తన పద్యాలను వీరికి చూపెట్టడం, వాటిని పరిశీలించి, సర్ది ఇవ్వడం కూడా అయింది. ఇదే సంవత్సరంలో ఆంధ్ర సారస్వత పరిషత్తు వార్షికోత్సవాల నిమిత్తం విజయవాడ నుండీ విశ్వనాధ సత్యనారాయణగారు వచ్చి సభలలోను స్కూలులోను ఇచ్చిన ఉపన్యాసాల ప్రభావం కూడా సాహిత్యంలో ఒక క్రొత్త చూపును చూపెట్టినది. ఎన్నో ప్రబలమైన సంస్కారాలు పనిచేసి సుప్రసన్నను కవినీ. విమర్శకుడినీ చేసాయి అప్పుడే ఆచారాల పట్ల, ఆడంబరాల పట్ల విశ్వాసం లేని అస్తికుణ్ణి చేసినప్పటికీ, క్రమంగా వీరి మీద ప్రతిబింబించిన వ్యక్తిత్వాలు ఇద్దరివి. ఒకరు శ్రీ అరవిందులు అయితే, మరొకరు శ్రీ విశ్వనాధ సత్యనారాయణగారు.

1953 సంవత్సరములో 'హృద్గీత' లోని కొన్ని పద్యాలు (సర్వేశ్వర మకుటం) వ్రాయడం జరిగినది. అప్పుడు వరంగల్లు నుండి వెలువడుతున్న "వివేకానంద పత్రిక" (దీని సంపాదకులు శ్రీ కొమ్ము సుబ్బారావుగారు)లో 1953-54లో అచ్చు అయినవి. ఇదే సమయంలో ఇది పుస్తకంగా కూడా వచ్చినది. ఈ పుస్తకమును సంపత్కుమారగారితో కలిసి రచించినారు. ఈ కృతికి శ్రీ విశ్వనాధ సత్యనారాయణగారు ముందుమాట వ్రాస్తూ 'శార్దూలమత్తేభములు ప్రౌఢిని సంపాదించుటకు యోగ్యములైన వృత్తములు. ప్రౌఢి యున్న గుణమీ చిన్న కావ్యమునందు సమృద్ధిగా నున్నది. ఏ గుణమైనను శబ్దగతమై, భావగతమై ద్విధాయుండును. ఈ రెండును సంయోగమునుబొంది కవితలో నొక విలక్షణమైన ప్రౌఢి భాసించును. అట్టి ప్రౌఢి యీ కావ్యమునందు గలదు. "కవులు వయస్సుచేత చిన్నవారు, కాని వీరి కవితా పాకము మిక్కిలి ప్రశస్తపథముననున్నది. భాషా భావములొక పరిపాకమునకు వచ్చినగాని యెవ్వరు ఇట్టి పద్యరచనన చేయలేరు" అని అంటారు. శ్రీ రాజరాజనరేంద్ర (చిత్రవిచిత్ర సినీవారపత్రిక సంపాదకులు

అవర్న ప్రింటర్స్ యాజమాని)గారు ముఖపత్రంను అచ్చువేసి ఇచ్చినారు. ఈ కృతిపై చక్కటి సమీక్షలు భారతి, స్వతంత్ర పత్రికల్లో వచ్చినవి.

స్వతంత్ర పత్రికలో 1954లో సుప్రసన్నగారి కవితలు రావడంతో సి. నారాయణ రెడ్డి, దాశరథిలతో పరిచయం ఏర్పడింది. ఈ సమయంలోనే "సాహితీ బంధు బృందం"ను ఏర్పాటు చేయడానికి ఆలోచనలు జరిగినా అవి ఫలించి 1955 ఫిబ్రవరిలో ఏర్పడింది. దీనికి స్థాపక అధ్యక్షులు వీరు. కార్యదర్శి బి. లక్ష్మణరావుగారు. దీని ప్రారంభం నిమిత్తం విశ్వనాథ సత్య నారాయణగారు వచ్చారని తెలుస్తోంది.

ఉదాహరణముల గురించి వ్యాసం 1954లో గోలకొండపత్రికలో వెలువరించడం శ్రీబోయినపల్లి వెంకటరామారావుగారు (కరీంనగరం) వెలువ రించిన సారస్వత జ్యోతి మిత్రమండలి ప్రత్యేక సంచికలో పోతనగూర్చి ఒక ఉదాహరణ చోటుచేసుకోవడం గమనించదగినది. ఈసంవత్సరమే ఆంగ్ల కవిత నొకటి వ్రాసారు.

1954 సంవత్సరములో శారదగారితో సుప్రసన్నగారి వివాహం జరిగింది.

ఇంటర్ చదువుకుంటున్నప్పుడు పోటీ నిమిత్తం 'ఎవరెస్టు' అనే కవిత వ్రాయడం దీనికి రెండవ బహుమతిగా తెలంగాణా రచయితల సంఘం వారు ఇచ్చారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పుట్టపర్తి నారాయణాచా ర్యులు, నార్ల వెంకటేశ్వరరావు గారలు వ్యవహరించారని తెలుస్తుంది. ఇది 1955 సంవత్సరములో జరిగినది. కాళోజీనారాయణరావు, గార్లపాటి రాఘవ రెడ్డి, పాములపర్తి సదాశివరావుగార్ల సహకారం, నేతృత్వంతో "తొలికారు" కవితా సంకలనం సాహితీ బంధుబృంధం నుండి వెలువరించడం జరిగింది.

1955 సంవత్సరములో బి.ఎ. చదువుకోవడానికి హైదరాబాదుకు వెళ్ళడం, అక్కడ మాదిరాజు రంగారావుగారితో ప్రత్యేక మిత్రుత్వం ఏర్పడి నది. జనగామలో జరిగిన "పోతన ఉత్సవాలు" రెండురోజులు ఘనముగా ఏర్పాటు చేసినారు. ఈ సభల్లో శ్రీయుతులు వానమామలై, దాశరథి, సి. నారా యణ రెడ్డి, పెండ్యాల చినరాఘవరావు, జె. బాపురెడ్డి ప్రభృతులు పాల్గొన్నారు.

బి.ఏ. చదువుతుంటున్న రోజుల్లోనే కాళోజీ నారాయణరావు గారిపై వ్యాసం, ఎంకిపాటలపై వ్యాసాలు వెలువరించారు. 1955లో మొగదల రామచంద్రరావుగారి స్నేహంతో చలం సాహిత్యాన్ని పరిశీలించడం, గాథానువృత్తితో పాటుగా వారితో ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా జరిగినట్లుగా తెలుస్తున్నది వీరి దగ్గరున్న ఉత్తరాల వలన.

1956 సంవత్సరములో పి. యస్. స్వామి, రాధాకృష్ణ, సుప్రసన్న గారలు కార్యకర్తలుగా తెలంగాణా రచయితల సంఘం వరంగల్లు తరపున ఆంధ్రప్రదేశ్ అవతరణ సంచికను కాళోజీ నారాయణరావు, పాములపర్తి సదాశివరావు, గార్లపాటి రాఘవరెడ్డి గారల సంపాదకత్వంలో వెలువరించారు. ఈ సంచికలో రెండు ప్రముఖ రచనలున్నాయి, ఒకటి "అమరశిల్పి" నాటికతో శ్రీ సంపత్కుమారగారు నాటక రచయితగా పరిచయం అవుతారు, ఇంకొకటి సుప్రసన్న "ఓరుగల్లు సాహిత్య సమీక్ష"

సుప్రసన్న సంపత్కుమారల కృతి ఆనందలహరి 1957లో వచ్చింది. దీనిని విశ్వనాథ సత్యనారాయణ గారికి అంకితం ఇచ్చారు. ఈ పుస్తకావిష్కరణ సభను తిలకించిన కాసుగంటి రాజేశ్వరరావుగారు ఈ పుస్తకం యొక్క ముద్రణా ఖర్చులు ఇచ్చారు. అపర్ణ అనే కావ్యం కూడా ఇద్దరు కలిసే రచించారు. ఇది అముద్రితం అయితే డా॥ సి. నారాయణరెడ్డిగారి కార్యనిర్వహణత్వంలో హైదరాబాద్ నందు యువకవులకు సన్మానం పేరిట అపర్ణ అముద్రిత కావ్యగానం 24 జూన్ 1955న జరిగింది. 'సతి' అనే కావ్యంను 5 ప్రకరణాలుగా రచించదలచి ఆలోచించి ప్రారంభించడం అయింది. కాని మధ్యంతరంగానే విచ్ఛిన్నమైపోయింది. 1955లో [illegible] వారివి విడి విడిగా రచనలు పత్రికలలో రావడం ప్రారంభం అయ్యాయి. సుప్రసన్న - సంపత్కుమారలు కలిసి [illegible] గురించి "[illegible]" కావ్యం రాయడం [illegible] వస్త్వాశ్రయము నాథమైన అనుభూతి విచారణా శీల-మైన కావ్యము. విశ్వనాథ మధ్యాక్కరలతో తొలిరచనలు 1956లో వచ్చినవి, వచన కవితకు విడిగా ఒక నిర్దిష్ట రూపం ఉండాలని భావించి ఒక ప్రయోగంగా ఉండాలని సుప్రసన్న తేజశ్చక్రమును రచించారు. ఇది అత్మాశ్రయము ఇందులోని ఛందస్సు ఒక నూతన ప్రయోగం లయానుగుణమైన గతి దీనియందు ప్రయోగింపబడినది తేజశ్చక్రము, దుఃఖ యోగిని రెంటి యందును ప్రధానదృష్టి భావసముద్వేలనము

కళాశాలలోని మిత్రుడు శ్రీనివాసరావుగారి ఆర్థిక సహాయంతో 1958లో ఈ పుస్తకంను అచ్చువేసినారు.

దేశోద్ధారక గ్రంథమాల వారు స్మారకోపన్యాసాలు ఏర్పాటుచేసి శ్రీ సుప్రసన్నచే ఉపన్యాసం ఇప్పించి రూ. 116/-ల తో సన్మానం చేసారు. ఈ స్మారకోపన్యాసాలు అన్ని కలిపి "ప్రభాస" అను వ్యాస సంకలనంగా వచ్చింది.

1956 సం॥నుండి ఓ నాలుగైదు సంవత్సరాలు ఖమ్మం, వరంగల్లు, హైదరాబాదులలో "శ్రీ మద్రామాయణ కల్ప వృక్ష పద్యాలు" పఠన ఉత్సవాలు జరిగినవి. ఈ సభల్లోను సుప్రసన్నగారికి భాగస్వామ్యం" ఉంది ఇప్పుడే భం డారు సదాశివరావుగారితో సన్నిహిత పరిచయం కలిగింది. 1957 సం॥లో వరంగల్లులో 'మిత్ర మండలి' ఏర్పడింది.

1958 సంవత్సరములో జువ్వాడి గౌతమరావుగారు 'జయంతి' పత్రికను ప్రారంభించినారు. ఈ సమయంలోనే హైదరాబాదులో 'రసధుని' అనే సంస్థను సుప్రసన్న, రామకోటిశాస్త్రి, మొవ్వలి నాగభూషణశర్మ, మాదిరాజు రంగారావు గారలు కార్యకర్తలుగా 'విశ్వనాథ సాహిత్యం'పై ఉపన్యాసాలు వ్రాయించి చదివించడం చేయించినారు. ఈ సభలను సెమినార్‌గా నిర్వహించేవారమని తెలిపారు, 1958లో 'శ్రీ లక్ష్మీనర్సింహోదాహరణము' వ్రాసినా అది 1960లో భారతి పత్రికలో అచ్చు అయింది. జయంతి పత్రికలో సంస్కృత రూపకాలు తెలుగు అనువాదము శీర్షికన నాలుగు వ్యాసాలు వచ్చినవి అంతకు ముందే ఈ ఉపన్యాసాలను సభలో విన్నటువంటి పెద్దలు భూపతి లక్ష్మీనారాయణ, వి.వి. రాఘవాచార్య ప్రభృతులు వాటిని ఉత్తమ పరిశోధనగా ప్రశంసించారని తెలుస్తుంది. (ఆంధ్రపత్రిక దినపత్రిక 22-11-58 సంచిక) అంటే సుప్రసన్నగారు యం.ఏ. ఫైనల్ చదువుతున్న రోజులన్న మాట. ఈ సమయంలోనే అబ్బూరి, దేవులపల్లి కృష్ణశాస్త్రి, నాయని సుబ్బారావు, గోపీచంద్, కుందుర్తి తదితరులు హైదరాబాదుకు రావడం వారితో పరిచయం అవడం జరిగింది.

1959వ సంవత్సరములో యం. ఏ. పూర్తి చేయడంతోటే సిటీ కాలేజీ, ఈవినింగ్ కాలేజీలలో పార్ట్ టైం లెక్చరర్‌గా చేరారు. ఇదే సంత్స

రములో బిరుదురాజు రామరాజుగారి నేతృత్వంలో "రామరాజ భూషణుని కృతులు" అను అంశంతో పరిశోధక విద్యార్థిగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చేరారు. ఈ సందర్భానుగుణంగా మద్రాసు దాకా, విజయనగరం దాగా విభిన్న ప్రాంతాలు వెళ్ళి అక్కడి పండితులను కలవడం తమ అంశం గురించి చర్చించడం జరిగింది. గోపీచంద్‌గారితో సాన్నిహిత్యం, వారితో చర్చలలో కొత్తమార్గం తట్టడంతో పరిశోధన సులభంగా సాగింది. 1961లో పరిశోధన పూర్తిచేసి సమర్పించడం, 1961 లోనే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అడ్‌హక్ లెక్చరర్ నియామకం జరిగింది. 1962 జూన్‌లో డాక్టరేట్ ప్రదానం అయింది. 1960 సంవత్సరములో వరంగల్లు నందు "కులపతి సమితి"ని స్థాపించినారు, ఈ సమితికి ముద్దనపూడి కోదండరామ శాస్త్రిగారు అధ్యక్షులుగాను, హరీంద్రబాబు గారు కార్యదర్శిగా వున్నారు. ఆ సందర్భంలో కాళిదాసుపై ఒక వ్యాసమును సమర్పించినారు. 1962లో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, వరంగల్లుకు లెక్చరర్‌గా వచ్చారు.

1958 - 64 సంవత్సరాలలో వ్రాసిన పద్యములను కొన్నింటిని కలిపి "అధునా" అనుపేర ఒక సంపుటిని 1964లో అచ్చువేసినారు. ఈ కావ్య సంపుటిని గోపీచంద్‌కు అంకితం ఇచ్చినారు. అయితే గోపీచంద్‌గారు ఈయనకు ప్రాచీన కావ్యాలను క్రొత్త దృక్పథమునుంచి వీక్షించడానికి పురికొల్పినారు. శ్రీ గోపీచంద్‌గారి సూచనమేరకు 5, 6 నాటికలు వ్రాయడం అవి రేడియోలో ప్రసారం కూడా అయినవి. 1963లో శ్రీ గోపీచంద్‌గారు దివంగతులు అయినారు. గోపీచంద్ గారితో కలిగిన మానసికమైన అనుబంధం "అధునా"ను అంకితమివ్వడంనకు ప్రేరేపించినది అను ఒక అందులోని అంకిత పంక్తులు చూస్తే తెలుస్తుంది.

"శ్రీ అరవిందదర్శన వ
శీకృతచిత్తత నీవునేను, రా
మాయణ భారత ప్రవణ
మంజుల భావన నీవునేను, స్వే
చ్ఛాయుత జీవన ప్రవహ
ణావృత భిన్న విచిత్ర భావ సం
ధాయిత నీవు నేను, ఒక
దారిన పోయెడు నట్టిషారపై

మనసున సద్ధర్మ భావన
మును సారస్వత మహోక్తి మూలస్తంభం
బనునాదృతి, మూడేండ్లుగ
తనరిన స్నేహమ్ము రూపుదాల్చిత దీవన్''

1960-61 సంవత్సరాలల్లో స్రవంతి మాసపత్రికలో 'జ్యోత్స్న పరిధి' అను నాటిక ఒకటి వెలువరించారు. 1964 సం॥లో ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీకి సభ్యుడిగా ఎన్నుకొన బడినారు. 1967 సంవత్సరములో అకాడమీ ప్రచురించిన "పసు చరిత్ర"కు సంపాదకత్వం వహించడం జరిగింది. ఇదే సంవత్సరం "సాహితీ బంధు బృందం" రిజిస్టర్ చేసి 'చేతనా వర్తనం' వెలువరించారు దీనికి శ్రీ సుప్రసన్నగారు సంపాదకులు. 1969-73 సంవత్సరములకు కూడా తిరిగి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సభ్యుడిగా ఎన్నుకోబడినారు. 1968 సం॥ములో పూనాలో జరిగిన "ఓరియంటల్ కాన్ఫరెన్స్‌కు" వెళ్ళారు. 1967-68 సం॥లలో జనధర్మ పత్రికలో "నేను చదివిన పుస్తకం" శీర్షికన క్రమంగా కొన్ని వ్యాసాలు రాసారు. 1968 మే లో జిల్లా రచయితల మహాసభలు నిర్వహించడం జరిగించి. వాటి యం.యస్. ఆచార్య (జనధర్మ సంపాదకులు) గారు ప్రధానంగా పని చేశారు. ఈ సభల్లో సుమారు 150 మంది రచయితలు పాల్గొన్నారు. దీనికి కార్యదర్శిగా సుప్రసన్నాగారే కార్యకర్తృత్వ బాధ్యతను తీసుకున్నారు. 1969-71 సంవత్సరాలమధ్య జనధర్మ త్రైమాసిక పత్రికను వెలువరించడం దానికి గౌరవ సంపాదకులుగా వ్యవహరించి 11 సంచికలు తెచ్చినారు.

"సాహిత్య వివేచన" వ్యాస సంకలనము 197_లో వెలువరించారు. ఇందులోని వ్యాసాలు అన్నీ 1968-71 మధ్య కాలంలో వ్రాయబడినవి. ఈ పుస్తకమునకు 1972 సంవత్సరములో ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీవారు ఉత్తమ విమర్శ గ్రంథంగా బహుమతి పురస్కారం చేసారు. 1973 సం॥లో శ్రీ భాష్యం విజయ సారధిగారి నేతృత్వంలో మొట్ట మొదటి అష్టావధానం చేసారు. ఈ అవధానాలు కరీంనగర్, వేములవాడ, ములుగు, హుస్నాబాద్, హన్మకొండ (ప్రపంచ తెలుగు మహాసభలు 1975) లలో చేసారు. దాదాపుగా 60, 70 అవధానాలు చేసి వుంటారు.

1974 సంవత్సరములో "ఋతంభర"ను ప్రచురించారు. ఇదే సంవత్సరములో 'జాతీయ సాహిత్య పరిషత్తు' ప్రారంభం అయినది. దీనికి కార్యవర్గ సభ్యుడిగా ఉండి వర్క్‌షాప్స్, కవితా గోష్ఠులు నిర్వహించడం చేస్తుండేవారు. 1975లో జాతీయ సాహిత్య పరిషత్తు పక్షాన వారి సంపాదకత్వంలో వరంగల్లు సభలో 'అగ్నిగర్భ' కవితా సంకలనంను ఆవిష్కరణ చేసారు.

పాండిచ్చేరికి 1974లో వెళ్ళడం, అక్కడ ఆశ్రమంలో పొందిన తాదాత్మ్యత, అంతవరకు మనస్సులో రగిలిస్తున్న అరవింద సమాలోచనం ఉప్పొంగి కెరటంగా "పాండిచ్చేరి పన్నెండు గీతాలు"గా పుస్తక రూపకంలో వచ్చింది. దీనిని ఆచార్య యస్. లక్ష్మణ మూర్తిగారు ఆంగ్లంలోకి అనువాదం కూడా చేసారు. 1977 సం॥లో "పాంచాలరాయ శతకం"ను వెలువరించారు. 1971 సం॥లో పట్నాలో సెమినార్‌లో పాల్గొని "రీసెంట్ ట్రెండ్స్ ఇన్ సౌత్ ఇండియన్ పొయెట్రీ" అంశంతో తెలుగు కవిత్వం పై ఒక వ్యాసాన్ని సమర్పించారు. 1977 నుండి 1980 వరకు నిర్వహించిన 'సంస్కృత భారతి' ఆధ్వర్యంలో శ్రీ భాష్యం విజయసారథిగారి 'ప్రహేళికలు' రెండు భాగాలు, మందాకినీ పుస్తకాలు వచ్చినవి. 1978లో కేంద్ర సాహిత్య అకాడమీ వారి ట్రావెల్ గ్రాంట్ వచ్చింది. తెలుగేతర రచయితలను, విశ్వ విద్యాలయాలలోని సాహిత్యాధ్యయనం నిమిత్తం. ఈ సంవత్సరమే యశస్వి గారి పితరులు వెంకటనర్సింహాచార్యులుగారు పరమపదించినారు. డా. ఇదే కాలంలో సాధన మాస పత్రికకు కార్యనిర్వాహక సంపాదకత్వమును వహించినారు. 198_ సంవత్సరము లో చెకోస్లోవాకియా కవితలు కొన్ని అనువాదం చేసి ఆంధ్రపత్రికలో ప్రచురించినారు. కేంద్ర సాహిత్య అకాడమీ వారు ప్రచురించిన 'భారతీయ కవిత' సంపుటాలలో వీరి కొన్ని కవితలను ప్రచురించినారు. అకాడమీ వారు ప్రచురించిన 'Who is who of Indian writers'లో వీరి పేరు నమోదు చేసినారు. 1967లో 1981 సం॥లో మద్రాసు నుండి వెలువడే Poet, బొంబే నుండి వెలువడే Pen, లండన్ నుండి వెలువడిన who is who or poetics లో వీరి కొన్ని కవితలు చోటుచేసుకున్నాయి. 1982 సం॥లో జరిగిన జాతీయ సాహిత్య పరిషత్తు గుంటూరు మహాసభల్లో ఆవిష్కరించిన హిరణ్యగర్భ కవితా సంకలనంకు సంపాదకత్వ బాధ్యత వహించారు.

శ్రీ సుప్రసన్నగారు, కె.కె. రామానుజాచార్యులుగారు నెల్లూరుకు తిక్కన మహా సభలకు వెళ్ళినప్పుడు పోతనోత్సవాలకు నాంది పలికింది. అదే సమయంలో వరంగల్లులో జి. యస్. మాధవరావుగారు, అమరేశం రాజేశ్వర శర్మగారు, సంపత్కుమారాచార్యులు గారు కూడా పోతన ఉత్సవాలను నిర్వహించుకోవడానికి ప్రయత్నాలు ప్రారంభించినారు. ఈ విషయాల్ని సమన్వయంగా చర్చించి, సాంస్కృతిక కార్యక్రమాలకు ఆచార్య ఎ.యు.ఆర్. సోమయాజులు గారిని కన్వీనర్‌గా అనుకొని ఒక కమిటీ వేసుకొని వరంగల్లులో పోతన పంచశతి మహాసభలు ఏర్పాటు చేయాలనే ప్రయత్నంనకు 1981లో అంకురార్పణ జరిగినా 1982లో మహా వైభవంగా ఈ సభలు జరిగినవి. (పోతన పంచశతి స్మారిక) ఈ సందర్భంలో ఆంధ్ర ప్రభ వారపత్రిక (1-3-82)లో 'పలికించెడి వాడు' అనే కథను వెలువరించారు. ఈ కథను చదివిన పాఠకుని మనోనేత్రం ముందు పోతనను ప్రత్యక్షం కావించిన మహనీయుడు సుప్రసన్న. ఈ కథలో గాఢమైన అనుభూతి, పరిణతి ఉంది. అంతే కాదు కథాశిల్పంలో చక్కటి నేర్పు ఉన్నట్టుగా అన్పిస్తుంది. ఈ కథ గురించి ఎంత చెప్పినా తక్కువేకాని దానిని చదివి ఆ అనుభూతిని ఎవరికి వారే పొందడం భావ్యం. ఇదొక్కటే కథ వీరు రాసింది ఇంతవరకు.

1983లో ఒక వ్యాస సంపుటిని తెచ్చారు అది సహృదయ చక్రం ఇందులోని వ్యాసాలు 1959 నుండి 1982లో వ్రాయబడిన కొన్ని వ్యాసాలను ఇందులో క్రోడీకరించారు. ఈ వ్యాసాలన్నీ సరస్వతీ తత్త్వమును చూపెడుతున్నవి. సాహిత్యానికి ఒక అంచు కవి, వేరొక అంచు సహృదయుడూ ఈ రెండు బిందువులు ఒకచోటికి వచ్చినప్పుడు సహృదయ చక్రమేర్పడుతున్నది. సాహిత్యానుభవమంతా దీనిలో అంతర్భవించిందే. సుప్రసన్నగారు చెప్పినట్టుగా ఈ గ్రంథం అలా ఆవిర్భవించింది.

ఇటలీలోని 'యూనివర్శిటీ ఆఫ్ ఆర్ట్స్' వారు ఒక సర్టిఫికెట్టును ప్రదానం చేసారు వీరి సాహిత్య కృషికి గుర్తింపుగా 1985-86లో కలకత్తా నందు జరిగిన అఖిల భారత ప్రాచ్య విద్వన్మహా సభలలో ద్రావిడ అధ్యయన విభాగమునకు అధ్యక్షత వహించినారు. 1987 సంవత్సరములో 'శతాంకుర' కవితా సంపుటిని వెలువరించారు. ఈ కవితాసంపుటిలో సరస్వతిని శతవిధాలుగా వర్ణించారు. మానవుడు తాత్త్వికంగా పొందే అనుభవాలను, తాత్త్విక చింతనలను అనుసంధించి వచ్చిన రచన ఇది.

1987 సంగలో కాకతీయ విశ్వవిద్యాలయం ప్రచురించిన దూపాటి వెంకటరమణాచార్యుల జీవిత చరిత్రంనకు సంపాదకులలో వీరు కూడా సంపాదకత్వ బాధ్యతను తీసుకున్నారు.

శ్రీలక్ష్మీ నృసింహోదాహరణము. దేవీపూజా, అగ్నిసూక్తములు కలిపి 1988 డిసెంబర్‌లో 'స్తుతి ప్రబంధము' అను పుస్తకమును అచ్చువేసినారు. ఆంధ్రదేశములో గల నృసింహదేవాలయాలను ఆయా దేవుడిని వర్ణిస్తూ రాసినవి నృసింహోదాహరణములు ఇందులో విభక్తి ప్రత్యయములను వాడుకొని అందించినారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఉత్తమ అధ్యాపకులుగా సన్మానం చేసినారు 1989లో. కాకతీయ విశ్వవిద్యాలయం, తెలుగు విభాగం ప్రచురించిన 'విమర్శిని' వార్షిక పత్రికలకు అసోసియేట్ ఎడిటర్‌గా పనిచేసారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు ప్రచురించిన 'మహాభారత సంశోధిత ముద్రణ'కు వీరు సంపాదకులు. సుప్రసన్న కేవలం కవిగాను, విమర్శకుడిగానే ఉండిపోకుండా పై విషయాలను మనం పరికించినప్పుడు ఉత్తమ కార్యకర్తగాను కూడా గోచరిస్తారు. ఆయన ఆధ్వర్యంలో వచ్చిన సాహితీ సంస్థలు, వాటిలో పాల్గొవడం మొదలగు వాటిని విశదంగా పరిశీలించినప్పుడు [illegible]వ దశకములో విశ్వసాహితి, హైదరాబాద్ వారు నిర్వహించిన అఖిలభారత రచయితల మహాసభల్లో కూడా పాల్గొన్నారు. ఉదయరాజు శేషగిరిరావుగారి కేశవనాథ శతకం, గార్లపాటి రాఘవరెడ్డి రచనలు, చిలుకపల్లి మధురవేదన, నాయని సుబ్బారావు వేదనావాసుదేవము, విశ్వనాథ వారి కేదారగౌళ (ఖండకావ్యము), మనోరమ పద్య సంపుటి మొదలగు పుస్తకాలు వెలుగు చూడడంలోని వీరి ప్రధాన పాత్రను గుర్తు చేసుకోక పోవడం తప్పే అవుతుంది ఎవరేమనుకున్నా.

[illegible]తిక ఆధ్యాత్మిక గ్రంథాలయం వరంగల్లు, శ్రీ అరవిందో సొసైటీ వరంగల్లులో సాన్నిహిత్యం ఉండడమే కాకుండా వాటి ఆవిర్భావానికి వీరి పాత్ర ఎంతగానో ఉంది. శ్రీ సుప్రసన్నగారి నేతృత్వంలో సుమారు 10 పి.హెచ్‌డీలు, [illegible] యం.ఫిల్‌లు వచ్చాయి. వారి వద్ద పరిశోధించే విద్యార్థులకు సాహిత్యాభినివేశం కలుగుతుంది. రాజకీయ, సామాజిక సాంస్కృతిక రంగాలలో ఆయనకున్నటువంటి అత్యంతాధునాతన భావాలు భారతీయతా భూమికను ఏ విధంగా అన్వయించుకోవాలో పరిశోధక విద్యార్థులకు అర్థమవుతుంది.

ఆయన విద్యార్థులను ఎవరిని కదిలించినా ఆయన దగ్గర పరిశోధక విద్యార్థులకు అపరిమితమైన స్వేచ్ఛనిచ్చి వారి నుండి కొత్త విషయాలు రాబట్టుకోవడానికి కృషి చేస్తారు పరిశోధక విద్యార్థులతోపాటుగా ఆయనా శ్రమించి కొత్త మూల్యాలను, విషయాలను, మార్గాలకు చెప్పడానికి, వ్యాఖ్యానించడానికి ప్రయత్నిస్తారు. ఈ కారణంచేత వీరి విమర్శ వ్యాసాలలో (సిద్ధాంత గ్రంథాలలో) భారతీయ సాహిత్యంపై ఒక కొత్త వెలుగును ప్రసరింప చేయడంనకు తమ వంతు కర్తవ్యంను నిర్వహించారు. అనవచ్చు నూతన సాహిత్య విమర్శక ప్రమాణాలను వీరు ఏర్పరచారు. అంతేకాదు ఈ వ్యాస రచయిత "వరంగల్లు జిల్లా రచయితల వాఙ్మయ జీవిత సూచిక" వెలువడమునకు వీరే ప్రధాన కారకులు.

సుప్రసన్నగారి గ్రంథములను పరికించినప్పుడు మనం ఒక విషయాన్ని స్పష్టంగా గమనించవచ్చును. నవ్యసంప్రదాయంను గురించి మొట్టమొదటగా సాహిత్య విమర్శలో చెప్పిన వారు వీరే. ఈ విషయంలో ఆయన నిర్దిష్టమైన సూత్రాలను, సిద్ధాంతాలను స్పష్టం చేస్తూ వచ్చారు అనేక సందర్భాలలో సాహిత్య విమర్శ మార్గంలో ఆయన సమకాలీన విమర్శకులలో క్రొంగొత్త మార్గాన్ని తొక్కే ప్రయత్నం చేస్తున్న వారిలో వీరు అగ్రగణ్యులు.

శ్రీ సుప్రసన్నగారి సాహిత్యమునకు భూమిక భారతీయ దర్శనం. భారతీయమైన మూల్యాలు భూమికగా ఆయన సాహిత్యంను అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. వివేకానందులు, విశ్వనాథ, శ్రీ అరవిందులు శ్రీమాత, జిడ్డు కృష్ణమూర్తి, రమణ మహర్షిల యొక్క రచనల ప్రభావం ఆయన జీవిత సాహిత్యాలపై అపారమైన ప్రభావం చూపెట్టినట్టుగా గమనించవచ్చును ఆయన రచనల్లో–

వచన కవిత్వంలోనూ, పద్యగేయ కవిత్వంలోనూ ఖండ కావ్య సంపుటాలను ముమ్మరంగా వెలువరిస్తున్న కాలంలో ఖండకావ్య సంపుటాలలో సైతం అంతస్సూత్రంగాకానీ, ఏక వాక్యతాగుణంగా కానీ భావాత్మక సంవేదనాన్ని ప్రకటించి కావ్యత్వ స్ఫూర్తిని కలిగించటంతోపాటు, ఆధ్యాత్మిక తాత్త్వికకావ్యాలను ఆధునిక దృక్పథంతో రచించే మార్గంతో, తమ కవితా మార్గంలో ఆధునిక కావ్య స్పృహకు ఒక నిండు తనాన్ని ప్రయోగ ప్రౌఢినీ కల్పించిన కవి సుప్రసన్న గారు.

ఆధునిక కావ్యంలో మానవుని ఆధ్యాత్మిక, సామాజిక ప్రవృత్తులకు సంబంధించిన ఆత్మ సంవేదన చైతన్యం వస్తువుగా జాలు వారుతున్నది. ఆధునిక కావ్యంలోని వస్తు స్వభావాన్ని బట్టి ముఖ్యంగా మూడు విధాలుగా ఆ ప్రక్రియను విభజించ వచ్చును.

1) ఆధునిక ఆధ్యాత్మిక కావ్యం
2) ఆధునిక తాత్విక కావ్యం
3) ఆధునిక సామాజిక కావ్యం

ఆధ్యాత్మిక సంవేదన అంతస్సూత్రంగా అభివ్యక్తమైన ఏక వాక్యత కాని, భావ సమైక్యతకాని, కథా సూత్రతగాని స్పష్టంగా గోచరించేది ఆధ్యాత్మిక కావ్యం. ఈ ప్రక్రియకుదాహరణగా సుప్రసన్న గారి శతాంకుర, పాండిచ్చేరి పన్నెండు గీతాలను చెప్పుకొనవచ్చును.

సమన్వయ దృష్టితో సంకలనం చేసే కవితా సంపుటాలు ప్రక్రియ సంకలన ప్రవృత్తి కలిగి ఉంటాయి. విభిన్న అంశాల పై అప్పుడప్పుడు వ్రాసిన ఖండకావ్యాలను కలిపి ఒక సంకలనంగా ప్రచురించే పద్ధతిలో కావ్యాత్వ స్పృహ ఉండడానికి వీలుండదు. కాని వస్తువుచేతగానీ ఒక దృక్పథంచేతగానీ, ఒక క్రమంలో నిబంధింపబడిన ఖండకావ్య సంకలనాన్ని కావ్య సూత్రచ్ఛాయగల ప్రక్రియగా [illegible] ఆధునా [illegible]

"ఆధునా" ఖండకావ్యములోని కవిత్వము నందు ప్రాచీన ఆధునిక యుగాల సమన్వయము స్పష్టముగా గోచరిస్తుంది. అంతేకాదు ఇందులోని ప్రతి శీర్షిక నిదర్శనంగా నిలుస్తుంది. సాంప్రదాయమును విడిచి పెట్టక దేశకాల పరిస్థితులకు అనుగుణముగా వీరి కలం సాగినది "భారతీయతఉపనిషత్సద్మవాటి" "పరమేశ్వర భావము కూడ వాసనే" అనుమాటల చాటు నుండి వీరి వ్యక్తిత్వం ప్రదర్శితమవుతుంది.

"ఒక వన్నియ ఎదలో భా
వుక శక్తిని చిదలే పెనో హో! ఇక ఈ
వికసించెడి వే వన్నియ

లేక దల్చును భావనా సందీప్తికలన్"

(అధునా పుట-10)

ఇంక నేను మేల్కొనియుందు, ఈ సమస్త
లోక భావనా వైవిధ్యలప్తి జరుగు
దాక మిను మన్నులంద చందాలు మల్లి
కా మనోజ్ఞమ్ములగు దాక. అపుడు నేను
కూడ ఒక మల్లె పూకాదు. (అధునా పుట-29)

"ప్రతి రక్త బిందువున పగులబడు నా వేళ
మీదె తెన్గు జాతి తన యెద యెల్ల విచ్చినది
నా జాతి విశ్వానరద చంచలాలతిక
నా భాష జీవ సంతాన సత్త్వపతాక" (అధునా పుట-36)

ఈ ఖండకావ్య సంపుటిలోని 21 ఖండికలు అన్నీ 1958-64 మధ్య కాలంలో వ్రాసినవి. ఈ పుస్తకమును శ్రీ గోపీచంద్‌గారికి అంకితం ఇచ్చారు. అంకిత పద్యంలో వారు చూపెట్టిన స్నేహభావన, గోపీచంద్ గారిపై గాఢమైన అనుభావనను ఈ క్రింది పంక్తులను చూస్తే తెలుస్తుంది.

'మనసున సధర్మ భావన
మును సారస్వత మహోక్తి మూలస్తంభం
బను నాదృతి, మూడేండ్లుగ
తనదిన స్నేహమ్ము రూపు దాల్చుత దీనన్'

'అధునా'లో ఆత్మాశ్రయ కవిత్వం కొంత, భావాశ్రయ వర్ణనలు చిత్రించడంలో ఆసక్తి కనిపిస్తుంది. వాటి వెనుక అత్యాధునికమైన ఫ్రాయిడ్ సిద్ధాంతాలలోని కామవాంఛాభిరక్తి మతాలోక వైపు వేదాంతతత్త్వ పరిశీలనలు కనిపిస్తవి.

ఈ పుస్తకములో జన్మదినము ఖండికలోని పద్యం ననుసరించి సుప్రసన్నగారి జన్మ తిథిని తెలుసుకొనవచ్చును.

యువ ఫాల్గుణ కృష్ణ నవమి
అవతరించు జీవు మనసు అద్దములోనన్

వివిధోజ్జ్వల మాతృ రూప
శివాకృతులు పల్లితములు శ్రీచక్రముగ్గై.

ఈయన భావనలోని భారతీయతా వాదాన్ని స్పృశించడమే కాకుండా, హిందూ సంప్రదాయంలోని మూల్యాలను అందించడానికి ప్రయత్నించడమే కాకుండా పాఠకుని అంతఃస్పృహలోకి చొచ్చుకొని పోతారు.

ఒక కిరణము సూర్యునితో – ఓహో సర్వ తేజస్సు
ప్రకటితమ్ము నావలనన పరిసూర్యులేన–యన్నట్లు
ఒక బిందువంబురాశి యన్న ఊహను పెంచుకొన్నట్లు
ఒక నేను నీవనుటయన్న ఊహలో తప్పేమి కలదు.
(తేజశ్చక్రము పుట–15)

ఆయన భావుకతను, ఆయన అక్షరాక్షరాలు పదిమందికి స్పృహను, సృజనను అందించాలనే కామన, ధ్యేయం ఇందులో కనబడుతుంది.

తేజశ్చక్రము : తేజశ్చక్రములో రెండు కావ్యాలున్నాయి. ఒకటి తేజశ్చక్రము, మరొకటి దుఃఖయోగిని తేజశ్చక్రములోని పద్యాల సంఖ్య ఒక వంద. మధ్యాక్కరలూ, ప్రస్తుత వచన గేయానికి (195[illegible]–53) మధ్యస్థంగా ఉండే ఇందులోని ఛందస్సు. ఛందస్సు ఏదైతేనేంగాని శ్రీ సుప్రసన్నగారు ఊహా విషయాన్ని పద్యంచేత కవిత నాట్యం చేయించగలరు. కమ్మని సంగీతం పాడించగలరు. మనోహరమైన రూప చిత్రాన్ని గీయగలరు.

"ఊహించుటన్నది మనస్సు కొరిగిపోవు లక్షణమ్ము
ఈ హృదయమందది తెగదు, ఎప్పుడు సాగునదియద్ది
ఈహ చుట్టు వేదాదుల ఊహలు భ్రమించి వేదు
ఒహో! చిత్ర మనస్సృష్టి! ఊహాసీమకందరావు" (పుట–7)

తేజశ్చక్రము ఆత్మాశ్రయముగా సాగినది. ఇందులోని ప్రతి పద్యం వేదాంత భావనకు లాక్కుపోతుంది. అద్వైతభావనను సమర్థిస్తూ సాగిన కమనీయకావ్యం ఇది.

ఈ పుస్తకంలోని రెండవ కావ్యం 'దుఃఖయోగిని' ఇది శ్రీ సంప త్కుమార గారితో కలిసి రచించినది. ఇది వస్త్వాశ్రయము. ఈ పుస్తకం 3 సర్గలుగా విభజించబడినది. రామాయణంలోని సీతా దుఃఖాన్ని కావ్యంగా గ్రంథించారు. సీతాదేవి మహాదుఃఖయోగ సమాధిలో ఉన్నట్లుగా చిత్రించిన ఈ కావ్యంలోని ఊహ క్రొత్తగానూ, మనోహరంగానూ ఉంది. ఈ రచయితల యొక్క స్వతంత్ర భావనాశక్తికి యీ కావ్యం నిదర్శనంగా నిలుస్తుంది. సీతాదేవి దుఃఖయోగినిగా ఆమె తపోముద్రలో ఉన్నట్టు ఎలా చిత్రించారో ఈ పద్యం ఒకటి చూడండి.

''ఈతమో సరస్సున నీమె హిమపటలప
రీత – రెక్కలు ముడిచిన శ్వేత పుండ
రీక మన్న విధమ్ముగా, వేకుజాము
రీడ రాంధ్యోత్థ శౌక్రిక రేఖిక వలె" (పుట–28)

'ఋతంబర'లోని కవితలు చేతనావర్తము సంపుటాలలోని రచనలను ఒక దగ్గరకు చేర్చి, ఇంకొన్ని కలిపి ప్రచురించినాడు. ఈ సంపుటిలో "మనోమయకోశంలోని మనుష్యుడు దివ్యత్వాన్ని అధిరోహించడం ప్రతీకాత్మకంగా చెప్పబడ్డది. దీనిలో వేదాంత, తాంత్రిక మనశ్శాస్త్ర విషయాలు సమన్వితిని పొందాయి" (చేతనావర్తం మొదటి సంపుటం) అలాగే ఈ ఖండికలలో సమాజం, మనిషి ఆక్రమించటంతో శైలిలో సరళతను రూపొంది ప్రవహించింది. సమన్వయ దృష్టితో సంకలనం చేసే కవితా సంపుటాలు సంకలన ప్రవృత్తిని కలిగి ఉంటాయి. విభిన్న అంశాలపై అప్పుడప్పుడు వ్రాసిన ఖండకావ్యాలను కలిపి ఒక సంకలనంగా ప్రచురించే పద్ధతిలో కావ్యత్వ స్పృహ ఉండడానికి వీలుండదు కాని వస్తువుచేతగానీ, ఒక దృక్పథం చేతగానీ, ఒక శిల్పంచేతగానీ, ఒక క్రమంలో నిబంధింపబడిన ఖండకావ్య సంకలనాన్ని కావ్య సూత్రచ్ఛాయగల ప్రక్రియగా సంభావించవచ్చును. సుప్రసన్నగారి "ఋతంబర" కూడా ఒక సమన్వయ సూత్రంతో పఠితకు కావ్య స్పృహను కలిగిస్తుంది.

పద్యంలో ఎంతగా పయనిస్తుందో ఈ కలం వచన కవిత్వంలో కూడా సమంగా ప్రయాణం చేస్తుంది. కవి కవికి భావనాపటిమలో భేదం ఉండవచ్చుకాని, ఆవిష్కారములో తేడా ఉంటుందని అంటారు ఈ ఖండికలో

"ప్రతి ఒక్కడు ఒకదీపశిఖ
ఎవడి మనస్సు వాడికే ఆవిష్కార శాఖ
కాని ఒకటే ప్రాణస్రోతస్సు అంతటికీ
అదే జీవనాధార" (ఋతంబర పుట 16)

అంతేకాదు —

ఒక్కొక్క మాటలో నుంచి
ఒకవేయి మనసుల్ని తీసి
హృదయ దర్పణం ముందు నిలబెడితే
అవరిపోయే అల్పమనస్సుల మధ్య
ఏ ఒక్క సాధు చేతస్సులోనో
ఏ మధుర గీతమో పలుకవచ్చు
ఒక జల సూత్రములా ఆ గీతి
సకల మనోవధుల నదించి
సాగుతున్న ప్రసన్న భావనా సుస్థితి"

(ఋతంబర పుట-16)

ప్రాచీన కావ్యాలను మధించిన ఆయన అంతరంగం, గోపీచంద్ గారు చూపెట్టిన నూతన మార్గము మః ప్రసన్న కవితాత్మకు క్రొత్త తొడుగును తొడిగింది. ఆ తొడుగు యొక్క పరిమళం ఎలా వల్లవిస్తుందో ఈ వాక్యాలలో మనం గమనించవచ్చును

"భవిష్యత్స్వరాలలోకి
భూతకాలపు నదులను మళ్ళించి
వర్తమాన లత పత్ర వల్లికలు వెలయించి
ఎక్కడిదో ఎప్పటిదో తెలియని
అపూర్వమైన
సౌందర్య పరిమళం వీచే చోట
స్వచ్ఛమైన భవభూతికరుణామయ వాగ్వీధి
అక్కడ—
గాలాన తగుల్కొన్న చేపలా
కాలం కదల లేదక్కడ" (ఋతంబర పుట-19)

అనడం వలన కావ్యాలలోని మాధుర్యంను, అందులోని భావనా వీచికలు పాఠకున్ని ఎలా తన్మయింప చేస్తాయో ఇందులో చెప్పారు.

తెలుగు కవులలో విమర్శకులు అయిన వారు తక్కువ. వీరిలో భాష్య కారులు చాలా తక్కువ. ఈ కొద్దిమందిలో ఎన్నదగినవారు ఆచార్య కోవెల సుప్రసన్నాచార్యులుగారు. సృజనాత్మక రచనలతో పాటు సప్రమాణం అయిన విమర్శ, నూతనత్వం, సాధికారం నింపుకున్న ఉత్తమ భాష్యం శ్రీ కోవెల సుప్రసన్న గారి కలం నుండి వెలువడిన ఋతుంభర ప్రతి కవితలో తను చెప్పదలచుకున్న విషయాన్ని సూటిగా చెప్పారు. ఈయన ప్రతి కవితలో విమర్శనాత్మకతను కూడా దిఙ్మాత్రంగా చూపెడతారు. సచ్ఛంప్రదాయ చ్ఛందిస్సుల్లో ఆధునికత కోరే నవ్యకవి సుప్రసన్నగారు, మార్పు ఈ విధంగా కూడా వస్తుందని అంటారు.

"స్మశానంలోంచే రానక్కరలేదు మార్పు
సౌందర్య నిరంతరాన్వేషణలోంచి రావచ్చు
సంపూర్ణతకోసం, సమగ్రత కోసం మనం చేసే
తపస్సులోంచి రావచ్చు, రమణీయ ఫలనిశ్చాయకంగా"

(ఋతంభర – ఎదిగిపో – 31)

ప్రస్తుత సమాజంలో పేరుకొని పోయిన అవకతవకలను, సమాజంలో ఘోరాలతో కూడుకొని ఉన్న పట్టు తెరలాంటి యవనికను ఇలా ప్రతిబింబింపచేసారు.

"శవగంధం కొడుతున్న ఈ పట్టు తెరని
శుష్కశ్మశానానికి పంపించండి" (ఋతంభర పుట – 13)

అని అంటూనే –

"జీవితానికి దుర్వ్యాఖ్య చేయకు
చిక్కని మనస్సుయొక్క అనుభూతిదాచకు" అని

(ఋతంభర – 15)

అనడంతో ఊరుకోకుండా 'మధనం' అనుఖండికలో ఇలా ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

'రావచ్చు చీకట్ల ముసురు
పోవచ్చు వెన్నెలల కిసురు
వెలుగుతుంది మనస్సులో నిత్యమైన
ఆత్మ పరిమళ రూప సౌందర్యరేఖ' (ఋతంబర-65)

ఋతంబర కావ్యం ఎన్నో అనంత సత్యాలను అందించి వాటిని మనకు చాటిచెప్పి ఆయన ఋతంబరుడు అయినారు.

సుప్రసన్న గారి ఇంకొక విలక్షణమైన కావ్యం 'శతాంకుర' 'నీచైర్గచ్ఛత్యుపంచదశా చక్రనేమిక్రమేణ' అన్న కవికుల గురువు మందాక్రాంతంలోని గురుత్వభావన అమోఘ సందేశం ప్రతి అంకురంతో అభివ్యక్తమవుతున్న నూరు కవితల గ్రంథం శతాంకుర. ప్రతి కవితకు శీర్షికుండదు. సహస్ర శీర్షములు గల పురుషుడొక్కడే. అలాగే శతాంకురయైన సుప్రసన్న కవిత ఒక్కటే ఏకత్వంలో అనేకత్వం ఇది.

'చైతన్యంతో కాగాడాతో నడిచేవాడికి
కాలమంతా వర్తమానమే
గతమూ, ఆగతమూ ఇప్పటి క్షణానికి
మహాద్వారంతో ఏర్పడ్డ నీడలు' (శతాంకుర పుట 36)

శతాంకుర ప్రారంభం కావడమే గమ్మత్తుగా మొదలు అవుతుంది. ఎందుకంటే ఇంతవరకు సుప్రసన్న సాహిత్యం చదివిన వారికి ఇందులో కవిత్వం స్థాయి ఎలా ఉంటుందో అంచనా వేసుకొని ప్రారంభిస్తే ఆశ్చర్యపడక తప్పదు. ఆ ఖండిక ఇది.

నా చేతిలోని ఆకాశం జారిపడింది
ముక్కలయింది వేలుగా, లక్షలుగా, కోట్లుగా
ప్రతి ముక్కలోనూ ప్రతిఫలించే ఏదో ఒక నేను
ప్రతిభ-సృష్టి జగత్తులోవలె
....
ఈ ముక్కలను కరిగించి ఒక ముద్దగా చేస్తే
దానిలో ప్రతి ఫలించే సహస్ర కిరణాలు
ఏ కళా దీపాన్ని వెలిగించేను! [శతాంకుర పుట 17]

అందుకే ఈ శతాంకుర చదివిన డా॥ సి నారాయణరెడ్డిగారు ఒక చోట ఇలా అంటారు. మొదటి కవితలో మొదటి పంక్తే నా బుద్ధిని విదిలించింది. చదువుతూ పోతుంటే ఈ శైలి, ఇంత సరళ శైలి ఎలా అలవడిందో లోతుల్ని ఎత్తులకె గిరేసే గుణం, చిన్న మాటలతో ఆకాశాన్ని అరచేతికందించే లక్షణం ఈ కవితల్లో దాదాపు అంతటా కనిపిస్తుంది. ఈ కవితల్లోని తాత్వికత, పారలౌకిక పరిధులను స్పృశించినట్టు కనిపించినా చుట్టూ ఉన్న మట్టినీ. మనిషినీ పట్టిస్తూనే ఉన్నాయి.

'చుట్టూ మంచు తెరలు కమ్ముకొన్న అద్దాల మండపం
నిండుగా పెన్నెల కురిసిన అపార సరోవరం
లేత ఎండల వెల్లవేసిన పితరుచిర సౌధం
వసంతపు అవపాతంలో ఓక్క్రుకున్న అసితైరావతం
ఈ పృథ్వీ—
క్షణక్షణమూ కొత్త రూపెత్తే సురసుందరి
కణకణమూ స్పందించే జీవరాజ పేటిక
ఈ పృథ్వీ—
చివురించడం, కోరుంచడం, ఫలించడం
బాల్యం, యౌవనం, కౌమారం, వార్ధక్యం
జీవితపు అంచుల నడిమి గ్రంథం
అటు పుట్టుకా ఇటు మృత్యువు
ఆ పుస్తకానికి రెండంచులు
ఈ పృథ్విపై జీవించడం ఎంతటి వరం' (శతాంకుర పుట-89)

సుప్రసన్నగారు తమ ప్రతి కావ్యంలో ఎక్కడో ఓ దగ్గర గురువర్యులు శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారిని తలువకమానరు ఈ పుస్తకంలో 89వ పుటలో చూడవచ్చు. అందుకే ఇలా అంటారు

"నా మూలం ఆధారబిందువు
నేను వికసిస్తే వేయంచులగొడుగుమ"

ఈ కావ్యాన్ని అవలోకించిన శేషేంద్రగారు వారి అనుభూతిని వెలిబుచ్చారు. "శతాంకుర ఆమూలాగ్రం చదివింపచేసింది. శబ్దాలు శక్తి

వంతమైన ప్రాణులైనప్పుడు వాటికి ఆ మహిమ వస్తుంది కాబోలు! ఈ మధ్య ఇంద్రియాల్ని ఇంత మోహింపజేసిన కవిత నాశ్రోత్ర సీమలో అడుగు పెట్టలేదు. ఇది ఒక సంకలనం కాదు తెలుగు కవితాక్షేత్రంలో ఒక సంచలనం, ఒక సంఘటన. అకలుషిత ప్రసన్న జలధారల్లా ప్రవహిస్తున్నాయి శతాంకుర లోని కవితా పంక్తులు''

ఈ శతాంకుర సరికొత్త భావాలకూ, కొత్త ఉపమలకూ, కొత్త ప్రతీకలకూ, కొత్త కల్పనలకు ఆలవాలం. పదానికి ఉన్న పరిమితులనూ, అర్థానికి ఉన్న గాంభీర్యాలను తలస్పర్శిగా అవగాహన చేసుకొన్న కవి సుప్రసన్న. ఛందోమర్యాదలను ఎరిగిన కవి ఈయన. అయినా వచనంలో కవితలను వెలయించినాడు. కేవలం ఛందస్సును నిరాకరించినంత మాత్రాన వచనాన్ని ప్రయోగించినంత మాత్రాన, భావం కవిత్వమైపోదు. అవి కేవలం కవితకు కనిపించే పొలిమేరలు. ఆ పొలిమేరల్లోనే ఉత్తమ కవితలను అందించ వచ్చునన్న అభిప్రాయం పూర్తిగా కాదనడానికే సుప్రసన్నగారు ఈ శతాంకు రను ఆవిష్కరణచేసారనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. డా॥ ఇరివెంటి కృష్ణమూర్తిగారన్నట్లుగా యతులకోసం తడుముకోకుండా, ప్రాసల కోసం పాకులాడకుండా, దైనందిన జీవితంలో పెనవేసుకునే భాషలో శ్రేయానుభూ తులను పొందగడమే వచన కవితకు ముఖ్య లక్షణం. మనస్వి అయిన వానికే ఇది సాధ్యం. తపస్వి అయినవానికే ఇది సాధ్యం. వ్యుత్పన్నత ఉన్నవానికే ఇది సాధ్యం. సహజమైన ప్రతిభ ఉన్న వారికే ఇది సాధ్యం. నూరుకవితలు నూరు అంకురాలు. నూరు ప్రరోహాలు, అభివ్యక్తిలో నూత్నత శ్రీ సుప్రసన్న ప్రత్యేకత"

వస్తువుతో సంపదించకుండా రూపం ఎలా ఉంటుందో తెలిపేదే వచన కవితా విభాగంలో వచ్చిన ఆధ్యాత్మిక కావ్యాలు. ఈ అంశంలో జరిగిన జరుగుతున్న – అంతరగతి తర్కాన్ని నిరూపిస్తుంది. మొత్తం ఆధ్యాత్మిక వస్తువులోనే రాయబడిన కవితా సంకలనము సుప్రసన్న గారి శతాంకుర ఇందులో ఆధ్యాత్మిక భూమిక బాగా పరిణత పొందినది.

ఆధ్యాత్మిక వస్తువుకు నేటి కవులు కల్పించిన సౌకర్యం ఒకటి ఉంది. ఆ సౌకర్యంను సుప్రసన్నగారు శతాంకురలో విరివిగా కల్పించారు. అది 'కవిత్వం యెప్పుడూ వాడుక భాష నించి జీవం పుంజుకొని తిరిగి అదే భాషకి

పునరుజ్జీవం కలిగిస్తుంది" (సాహసి-వజీర్ రహ్మాన్ పుట-91) అంటే భావన్లో సౌరళ్యం, వచన రూపం వల్ల అన్వయంలో సౌలభ్యం అన్న రెంటినీ ఈ కవులు సాధించారు. ఈ సాధన శతాంకురలో మనకు కనబడుతుంది. ఏ అభివ్యక్తికైనా కవులకు వచనంలో ఎంతో సౌకర్యం ఉంటుంది. కేవలం భావాభివ్యక్తి వల్ల కలిగే సౌందర్యంతోనే వచన కవితకు ప్రాణ ప్రతిష్ఠ జరుగుతుంది. కాబట్టి ఇక ఈ మార్గంలో ఛందస్సుల అడ్డంకి ఉండదు కాని కవి దృక్కోణం నుండి వచన కవితా మార్గమే ఎక్కువ సౌకర్యం. ఛందస్సు మీద అధికారాన్ని సాధించడానికి కవి చేసే ప్రయత్నం ఈ మార్గంలో అవసరంలేదు కాబట్టి, ఆ శక్తినంతా అభివ్యక్తిలో నవ్యత, గాఢతలకు కవి మళ్ళించుకో గల్గుతాడు. సుప్రసన్న ఋతంభర, శతాంకురల్లో ఇది మనకు స్పష్టంగా కనిపిస్తుంది. ఆధునిక కవిత్వానికి ప్రాణం పోస్తున్న ముఖ్య కవితా సాధనాలు భావచిత్రాలు, ప్రతీకలు. ఈ భావ చిత్రాలు, ప్రతీకలు 'శతాంకుర' లో ప్రతిబింబించి వచన కవితా మార్గంలో ఆధ్యాత్మిక వస్తువుకు విశిష్ట స్థానాన్ని కలిగిస్తున్నాయి. అందుకే శ్రీ సుప్రసన్నగారి శైలి 'ప్రతీకాత్మక శైలి' అని శ్రీ జి.వి. సుబ్రహ్మణ్యం గారు అంటారు. అంతేకాదు "కవితా రూపాన్ని కూడా వివిధ వస్తువులకు పనికి వచ్చేటట్లుగా మలచుకోవడంలో కవి ప్రతిభ వినియోగం కావాలి. ఈ విషయంలో 1961లో చలంతో ప్రారంభమైన కృషి 1987లో సుప్రసన్నగారి శతాంకురతో సమగ్ర స్వరూపాన్ని పొందిందని చెప్పవచ్చును. చలం ఆలోచన నుండి అనుభవానికి చేరాడు. సుప్రసన్న అనుభవాన్ని అలోగనగా ఆవిష్కరించారు, ఇవి ఒక తొడిమకు పూసిన రెండు పూలు అన్న జి.వి. సుబ్రహ్మణ్యంగారి అభిప్రాయం 1961 నుండి 1987 వరకు వచన కవితా మార్గంలో వచ్చిన ఆధ్యాత్మిక వస్తువు యొక్క సత్పరిమాణునాన్ని తెలుపుతుంది.

మహాపురుషులు చూపిన మార్గంలో జీవితాన్ని నడపటం కేవలం వారి సంభోదాలను కవిత్వ భాషలో రాయడమే కాకుండా, మానవ నడుమన ఉండే ఏకాత్మతను అనుభవించి ఆ అనుభూతిని కవిత్వీకరించడమే ఈ ఆధ్యాత్మిక కావ్యాలలో కనిపిస్తుంది. అసలు ఆధ్యాత్మిక కావ్యాలలో ప్రధానంగా కనిపించాల్సింది ఇదేనన్నా తప్పులేదు.

సుప్రసన్నగారు ఏకాత్మతాభావాన్ని సుందరంగా అభివ్యక్తీకరించినారు. వచన కవిత్వమార్గంతో ఆధ్యాత్మిక కావ్యశాఖ వచ్చి బలపడి ఈ కవితా రూపంలోని వస్తు పరిధిని విస్తృత పరిచింది.

శ్రీ సుప్రసన్నగారి సాహిత్యానికి భూమిక భారతీయ దర్శనం, భారతీయమైన మూల్యాలు భూమికగా ఆయన సాహిత్యము అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. వివేకానందుల, విశ్వనాథ, అరవిందుల, శ్రీమాత, జిడ్డు కృష్ణమూర్తి, రమణ మహర్షిల యొక్క రచనల ప్రభావం ఆయన జీవిత సాహిత్యాలపై అపారమైన ప్రభావం చూపెట్టినట్లుగా గమనించవచ్చును ఆయన రచనల్లో.

హృద్గీత :

ఈ శతకమును 1954లో వెలువరించారు శ్రీ సంపత్కుమారాచార్యులుగారితో కలిసి ఈ శతకములోని వృత్తాలన్నీ శార్దూల మత్తేభాలు, ప్రతి వృత్తంలోను శార్దూలలంగనో పద్ధతికాని, మత్తేభగమన గాంభీర్యం కాని గోచరిస్తుంటుంది. ఈ కృతిలో గమనించదగినది సమాస సంఘటనము, వాక్యగతమైన కాకువులు శిల్ప ప్రయోజనాన్ని అర్థించి శబ్దప్రయోగములలో రచయితలు అనుసరించిన స్వాతంత్ర్యము మెచ్చదగినది, ఇందులో సమాస పదగుంఫనలతో పాటుగా స్వభావోక్తులతో జాతీయత ఉట్టిపడే పద్యాలు కూడా ఉన్నాయి.

"ఒక్కొక్కప్పుడు నీవు లేవనుచు నేనున్నావటం తెంచెదన్
ఒక్కొక్కప్పుడు నేను లేవనుచు నీవున్నావటం చెంచెదన్
ఒక్కొక్కప్పుడు నీవు నేనొకటియే యోగంబటం చెంచెదన్
ఒక్కొక్కప్పుడు తండ్రి బిడ్డల మటంచూహింతు సర్వేశ్వరా!"

(పుట 4-18వ పద్యం)

ఈ శతకం "సర్వేశ్వరా" అనుమకుటంతో సాగింది.

ఆనందలహరి :

ఈ కృతికూడా సంపత్కుమార గారితో కలిసి రచించినదే. ఈ కావ్యానికి కథా బీజం రామాయణంలోని అరణ్యకాండలోని 74వ సర్గలోని శబరి వృత్తాంతంను 'ఆనందలహరి'గా మలిచారు. ఈ ఆనందలహరిలో విశ్వనాథ రచనామార్గాన్ని అనుసరించి పద్యరచన జరిగింది. విశ్వనాథ వారి ప్రౌఢిమ ఇందులో ద్యోతకం అవుతుంది. ఇది 5 ప్రకరణములుగా సాగిన లఘుకృతి.

> 'గుండెల చిచ్చులన్ బరచుకొన్న విధమ్మున జీవితమ్ము నీ
> కుండెను దీనికారణమహో! యొక 'నేన'నునట్టి యూహ, లే
> యెండల మంచుబిందులు లయించిన యట్టులు స్వామి చింతయే
> గుండెలలో సుధాధుసులు కూర్చును, చేతము శాంతినందెడున్'

ఈ కృతి విశ్వరాధవారికి అంకితం ఇచ్చారు.

పాండిచ్చేరి పన్నెండు గీతాలు

1974 సంవత్సరంలో పాండిచ్చేరికి వెళ్ళడం, అక్కడ ఆ మంలో పొందిన తాదాత్మ్యత, అంతవరకు మనస్సులో రగిలిస్తున్న అరవి సమాలోచనం ఉవ్వెత్తున పొంగి కెరటంలా 'పాండిచ్చేరి పన్నెండు గీతాలు అవతరించింది. ఈ గీతాలను ఆచార్య యస్. లక్ష్మణమూర్తి గారు ఆంగ్లం అనువదించారు,

పాంచాలరాయ శతకము :

వరంగల్లుకు 10,12 కి.మీ. దూరంలో హవేలీ శాయంపేటకు వెళ్ళడం, అక్కడగల పాంచాలరాయస్వామిని దర్శించుకోవడం ఆ అనుభూతి, తాదాత్మ్యతకు నిదర్శనంగా "శ్రీ పాంచాలరాయ శతకం"ను రచించినారు 1975 సం॥లో. ఇది విశిష్టాద్వైతంతో కూడుకొనినది. ఈ శతకం వచనంగానూ, పద్యంగానూ నడిచే ఛందస్సు. మధ్యాక్కరలో రాసిన ఈ శతకములో ఇంద్రగణాల స్థానంలో అక్కడక్కడ భలము, నలలము వాడటం జరిగింది.

యతి లాక్షణిక సంప్రదాయాన్ని బట్టి చతుర్థ గణాదియందు ఉపయోగింపబడిన చందులో.

స్తుతి ప్రబంధము

ఇందులో దేవీపూజ, అగ్నిసూక్తము, శ్రీలక్ష్మీనృసింహోదాహరణము లను కలిపి 1988 డిసెంబరులో స్తుతి ప్రబంధముగా ప్రచురించినారు. ఇందులోని "శ్రీ లక్ష్మీనృసింహోదాహరణము"లలో ఆంధ్రప్రదేశ్‌లోగల పలు నరసింహమూర్తులను దర్శింప చేసినారు. అగ్నిసూక్తం చాలా గొప్పగా ఉంది.

మాయ్యేడు మార్లు మ్రొక్కెద
వయ్యా సప్త స్వరముల వ్యాహృతులను ఆ
త్రయ్యా ముఖ పద్మ మాలల
నెయ్యము విల్చుతే సమర్పణీయుడ నీవై

(పుట 5 అగ్నిసూక్తం)

ఉదాహరణములలో విభక్తి వాచకములను వాడినారు.

శ్రీ మృణాళమ్మగారి ఊహ ఎంత సహజంగా నడుస్తుందో మరొక మారు గమనించ వచ్చు అది ఏ కావ్యమైనా, ఏ ఖండికైనా

"మేము వచ్చేది దారివెల్లమీ వాడు తొలివాగురేడు
తామల్పుగా గిరి చుట్టు దారిగా చుట్టుకొన్నాడో!
ఆమె పద్మావతి, కొంగులంచుల సొగసుల కొసల
కో ముడి విన్నైచికొన్నదో యేమొ పారిపోకుండ
పామదుగ్గావ మూర్తి విమ సంయమిచిత్తాబ్జవర్తి!"

(కృపారేఖ పుట 36)

సాహిత్య వివేచన

ఈ గ్రంథంలోని వ్యాసాలు అన్నీ 1968-71లలో వ్రాసినవి. ఈ గ్రంథానికి 1972 సం॥లో ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డును

ఉత్తమ విమర్శా గ్రంథంగా బహుమతి పురస్కారం చేసారు. ఇందులో వ్యాసాలు రాస్తున్నకాలంవరకు ముందు గల 1949 తరువాత తెలుగు కవిత్వం లోకంలోని వివిధ పరిణామ దశలనూ అంతర్లీనముగా సూచించారు.

సహృదయ చక్రము

14 వ్యాసాల సంపుటి సహృదయ చక్రము. ఇందులోని వ్యాసాలను పరికించాక సుప్రసన్న హృదయం. సహృదయంగాను, ఆలోచనామృత రసపరిప్లుతం. అదే సుప్రసన్న రచనా రస సరస్వతికి కోవెల. ఆ కోవెల లలోని షోడశకళాన్యాస వ్యాసమూర్తులలో గరుడాళ్వారు, హరిహర మూర్తి, రామాయణ తారావళి, కల్పవృక్షం, ఏయిపడగలు, రుక్మిణీ కళ్యాణము చోటు చేసుకొనటంతో ద్వైతాద్వైతసమాహారం ప్రశంసా పాత్రంగా ఉంది. ద్వైతంలో అద్వైతం అందుకొన జేసిన వీరి విశిష్టాద్వైత పరిజ్ఞానానికి జోహరులు చేయక తప్పదు

శ్రీ సుప్రసన్నగారుపై గ్రంథాలు మాత్రమే కాకుండా ఆయనవద్దర అముద్రితంగా నాలుగైదు వ్యాస సంపుటాలుగా రావడానికి సరిపడేన్ని వ్యాసాలు 'కన్నీటుకొలను' కవితా సంపుటి, 'శ్రీనిరుక్తి' అష్టోత్తర శతనామావళినను సరించి ఒక్కొ నామానికి ఒక్కొ పద్యం చొప్పున వ్రాసినవి, ఇతర కావ్య ఖండికలు కూడా ఉన్నాయి.

వీరిపై శ్రీ విశ్వనాధ సత్యనారాయణ, విశ్వనాధ వెంకటేశ్వర్లు గారి ప్రభావము ప్రగాఢమైనది. ఒక విధముగా వీరిరువురిపైన గురుభావము కూడ కలవారు. విశ్వనాధ వారి పైనున్న గాఢానురక్తికి నిదర్శనంగా వీరి మొదటి కావ్యంనుండి శతంకర వరకు వచ్చినవాటిలో ఎక్కడో ఒకచోట వారిని పేర్కొనకపోరు. శైలిలో ప్రత్యేక ముద్ర యేర్పడినది. ఈనాటికీ 1954లో రచించిన మొదటి కావ్యం నుండి ఈ నాటి రచన వరకు వారికి కంఠతా ఉంటుంది. ఆయన గళ స్వరంలో ఆ అక్షరాల రుచులు ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి. ఇందుకు వీరి అవధానధారణ కూడా కొంత కారణం కావచ్చును.

సూర్య తేజస్సును కొలవడానికి మిణుగురులు చాలనవుతుందా! ఇది వారి రేఖా చిత్రంను చిత్రించే ప్రయత్నం మాత్రమే కాని సమగ్ర చిత్రీకరణ మాత్రం కాదు. ఇప్పుడైనా చెప్పానని సహృదయులు భావిస్తే అదే పదివేలు.

విమర్శనాత్మక రచనలతో పాటుగా స్వప్రమాణం అయిన విమర్శ మౌలికత్వం సాధికారం నింపుకున్న ఉత్తమ భాష్యం శ్రీమాన్ కోవెల సంపత్కుమారాచార్యులు గారి కలం నుండి నవోన్మేషంగా జాలు వారుతుంది.

వ్యాసాలు

1. తెలుగులో ప్రత్యేక కావ్యం—ఉదాహరణ — గోల్కొండ పత్రిక 5/54
2. ఎంకి పాటలు—విభిన్న కోణాలు; నాలుగు వ్యాసాలు — స్రవంతి 10/55
3. నా దృష్టిలో కథారచన — తెలుగుదేశం [illegible]/56
4. ఓరుగల్లు సాహిత్య సమీక్ష — ఆంధ్రప్రదేశ్ అవతరణ సంచిక, వరంగల్లు 1[illegible]/56
5. కాకతీ నా గౌరవ — స్రవంతి 12/56
6. వేటి సాహిత్యము (దేశోద్ధారక స్మారకోపన్యాసం) — ప్రభాత 1957
7. ఆత్మవేదన—వి[illegible]పల్లి రామారావు — స్రవంతి
8. ? — జయంతి 8/59
9. ఈ దశాబ్దపు తెలుగు కవిత — స్రవంతి 1966
10. కవివాదులు (తంయ్యాల లక్ష్మీనృసింహాచార్యులు) — ఆం.ప్రదేశ్ 9/60
11. రామాయణతారావళి — ఆంధ్రప్రభ, విజయవాడ
12. నేటి కవిత సంప్రదాయము — జయంతి
13. వచన పద్యం — జయంతి
14. శ్రవ్య కావ్యేతి వృత్తము — భారతి 5/61
15. కృష్ణయజ్వా అలంకారముక్తావళి — ఆంధ్రప్రదేశ్
16. మహాకావ్యము—మహాప్రబంధము — ఆంధ్రప్రదేశ్ 9/62
17. హరిహరనాథ తత్త్వము — కృష్ణాపత్రిక 8/64
18. విశ్వనాథ హరిహరాద్వైతము: శివధర్మ ప్రత్యేక సంచిక 11/65

19.	మహాకావ్యగుణములు	జ్యోతి, వరంగల్లు 1965
20.	తెలుగు విమర్శ—విశ్వనాథ పాత్ర	సప్తతి నీరాజనము
21.	ఆముక్తమాల్యద కావ్య శిల్పము	సాహితీవాల్లభ్యము 1967
22.	శ్రీకృష్ణదేవుని నిర్వేదము	జనధర్మ వారపత్రిక 1967
23.	కాలాతీతవ్యక్తులు	జనధర్మ 1967
24.	నరేంద్రుడు	జనధర్మ 1967
25.	నగరంలో వాన	జనధర్మ 1/1968
26.	రాయప్రోలువారి అమలిన శృంగారం	జనధర్మ 1968
27.	జీవనగీత—కాళోజి	జనధర్మ 1968
28.	కోనంగి	జనధర్మ 1968
29.	స్వర్ణహంస	జనధర్మ 1968
30.	వచన కవిత—కథాకావ్యం	ఫ్రీవర్స్ ఫ్రంట్
31.	వచన పద్యం ఒక జిజ్ఞాస	జనధర్మ వారపత్రిక 11/88
32.	అముద్రిత కావ్యము తాత్త్విక దృష్టి	జనధర్మ 1/69
33.	తెలుగులో కొన్ని ఆధునిక నవలలు సమ్‌రీసెంట్ నావల్స్ ఇన్ తెలుగు	మాధ్యమ్ అలహాబాదు హిందీలో 1969
34.	ఎవడు సహృదయుడు	జనధర్మ ద్వైమాసిక 3/69
35.	పొరపాటే తిరుగుబాటు	" " 7/69
36	ప్రగతి వాద కవిత దాని పరిణామము	" " 11/69
37.	నవకవిత—తత్త్వదర్శనము	" "
38.	అభ్యుదయ కవిత్వం తర్వాత	ఆధునిక సాహిత్యంపై సెమినార్
39.	సాహిత్యం—జాతీయీకరణ	యువభారతి
40.	కల్పవృక్షం—ఆధునికేతిహాసం	జనధర్మ ద్వైమాసిక 7/71
41.	ఉల్లేఖనీయ ప్రకాశం (హిందీ)	ప్రకర 7/71
42.	నేటి కవిత అంతర్ముఖీనత	సాహిత్య వివేచన
44.	వచన కవిత	మహతి, యువభారతి 1973
45.	నవ్య కవిత్వారంభం	విమర్శిని—1-1976
46.	ఆధునిక తెలుగు విమర్శ	జాగృతి దీపావళి సంచిక 76

47. దేవితత్త్వం — జాగృతి 10/77

48. మహాగ్రంథాలు–సహృదయ చక్రం — జాగృతి దీపావళి సంచిక 76

49. [illegible] అతీత, వర్తమాన భవిష్యత్తులు — మననవల పరిశీలన 78

50. [illegible]పనిషగలు ఆధ్యాత్మిక భావ భూమిక — విమర్శిని–3/1979

50. 70వ దశకంలో తెలుగు కవిత — మూసీ 8/80

52. చివరకు మిగిలేది–అదృశ్య కేంద్రబిందువు — సాధన 1981

53. రాయప్రోలువారితో ముఖాముఖి — సాధన 7/81

54. సంక్షుబ్ధ వర్తమానకలో–భారతీయ సంస్కృతి — 20-6-82
– జాతీయ సాహిత్య పరిషత్తు అధ్యయన వేదిక వరంగల్లు

55. వర్తమాన కవిత్వ దర్శనము – అభ్యుదయ కవిత్వానంతర ధోరణులు
1990

56. సాహిత్యం యుగ విభజన – దాని పరిమితి — 16-2-90

57. తెలుగు నవల [illegible] చైతన్యము– — 2-2-86

58. సాహిత్య అనుశీలనలో [illegible] ప్రాధాన్యము
4-8-85 & 11-8-85 ఆంధ్రపత్ర

59. తిరుపతి వేంకటకవుల బుద్ధ చరిత్రము — 19-1-[illegible] A.I.R [illegible]

60. తెలుగులో స్మృతి కావ్యాలు — 26-10-9[illegible]
(వాయవి సుబ్బారావు స్మారకోపన్యాసం)

61. ప్రాబ్లమ్స్ ఆఫ్ ట్రాన్స్లేటింగ్ సంస్కృత్ డ్రామాస్ ఇన్ టు తెలుగు

62. ద్రావిడ భాషాధ్యయనం–అధ్యక్షోపన్యాసం –
ఓరియంటల్ కాన్ఫరెన్స్ 10/86 కలకత్తా

63. జీవన్ వేదన యాజ్ కావ్యహేతు

64. నేటి సమాజ సమస్యలు తత్కారణాలు

65. ది ఇంపాక్ట్ ఆఫ్ అండాళ్స్ పోయెమ్స్ ఆన్ తెలుగు లిటరేచర్ అండ్ ఆర్ట్స్ — 14-8-83
శ్రీవిల్లిపుత్తూరు సెమినార్

66. మతతాత్విక సాంస్కృతికోద్యమములు — జనవరి 1985

67. తెలుగులో తులనాత్మక పరిశోధన
–కార్లసాటి శ్రీరామమూర్తి షష్టిపూర్తి సంచిక

68. గరుడోపాఖ్యాన ఇన్ మహాభారత

69. ఈస్థెటిక్ అప్రైజ్‌మెంట్ ఆఫ్ యక్షగాన మదురై సెమినార్ 2/90

70. కవిత్వము–స్పందనమూలాలు– దోణప్ప షష్టిపూర్తి సంచిక

71. శ్రీ అరవిందులు–సావిత్రి – 15-8-90 ఎఐఆర్ వరంగల్లు

72. నవ్య సంప్రదాయంలోని చారిత్రిక కావ్యాలు– 1989

73. ఆధునిక కవితలో సమన్వయం కోసం పరిపూర్ణత కోసం–అన్వేషణ
4-11-87 తిరుపతి సెమినార్

74. కవిత్వంలో అనుభూతి

75. నల్లాన్ చక్రవర్తుల రఘునాధాచార్యులు 'తెలుగు వెలుగులు'
ఆంధ్రప్రభ

76. ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రితో ముఖాముఖి

77. గురువును మించినది ఆత్మాన్వేషణ (శ్రీ జిడ్డుకృష్ణమూర్తి ఉపదేశం
నకు వ్యాస రూపం) 9-2-86 ఆంధ్రపత్రిక

78. కథానిక ఇతివృత్తము

79. అన్నమయ్య కవితా సౌందర్యము స్రవంతి 1/89

80. విశ్వనాథ రచనలలో కారుణ్య రసమూలాలు 5-10-8 ఆంధ్రప్రభ

81. కాళిదాసుపై భాసుని ప్రభావం 19-1-86 ఆంధ్రప్రభ
వివేచన Vol. XIV (89-90) ఉస్మానియా సెమినార్ 1990

82. విశ్వనాథ – విమర్శ

83. విశ్వనాథ వాఙ్మయాధ్యయనం సమన్విత దృక్పథం 27-12-88

84. ఆధునికత ఒక వివేచన

85. తెలుగు పద్యం

86. మహా కావ్య గుణములు

87. సంస్కృత రూపకాల అనువాదం జయంతి 22-11-58

88. కవితాశరథి దాశరథి (చైతన్య కవిత–5) విభవవసంతం

89. దాశరథి పద్యం స్రవంతి 11/88

90. విశ్వనాథ సాహిత్య సాధన 1971 నటరాజ కళానికేతన్
ప్రత్యేక సంచిక

91. తెలుగు కోట–ఒక పరిశీలన

రాయప్రోలు సాహిత్య సౌందర్య సందర్శనం వంశీ ప్రచురణ 1980

92. రావూరి భరద్వాజ "జీవన సమరం" భరద్వాజ భారతం 1983

93. దాశరథి వ్యక్తిత్వం కాంతి కవాటం దాశరథి 1975

94. నాలోని నాదాలు అడుగు జాడలు 1976

(కుందుర్తి కృతులపై సమీక్షా వ్యాస సంకలనం)

95. గురజాడ నిజమైన చైతన్యం సాధన 1981

96. వసుచరిత్ర వైభవము రామరాజభూషణుని పీఠం భీమవరం

97. హైందవారాధనా విధులలో ముద్రల ప్రాధాన్యము–

కైలాస దర్శనం అనుబంధం–6 1986

98. విశ్వనాథ సాహిత్యాధ్యయన నేపథ్యం– విశ్వనాథ సాహిత్య

వ్యక్తిత్వం తెలుగు అకాడమి 1989

99. కావ్యాలలో హిమాలయ సౌందర్యము "కైలాస దర్శనం"

అనుబంధం–2 1986

100. మన మరుపు మహనీయులు–పాములపర్తి సదాశివరావు

శక్తి [illegible] 25–[illegible]–85

101. వ్యక్తి వికాసం–21వ శతాబ్దపు ఆలోచనలు

సమాలోచన విజయవాడ (ప్రారంభోపన్యాసం) 30–3–91

102. అనుబంధాలకు అతీతంగా నేను–(శ్రీ జిడ్డు కృష్ణమూర్తి తాత్విక చింతన)

ఆకాశవాణి వరంగల్లు 11–5–91

103. వేంకట పార్వతీశ్వరకవులు – ఏకాంత సేవ

ఆకాశవాణి వరంగల్లు 7/91

స మీ క్ష లు

1. మహాప్రసన్న సాహిత్య వివేచన సన్నిధానం ఆంధ్రభూమి 12-9-71
2. లిటరరీ ట్రెండ్స్ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 16-10-71
3. ఫిలాసఫీ వడదెబ్బను తట్టుకోగలిగితే – శతాంకురాల మృదుస్పర్శకు పులకరించవచ్చు. చేరాతలు - ఆంధ్రజ్యోతి

4. మధనంలోనే ప్రసన్నత – ఆవిష్కృతమయే "శతాంకుర"
సి.రా. (సి. రాఘవాచారి) విశాలాంధ్ర 1[illegible]-4-[illegible]
5. ఆనందలహరి – జయంతి కుమారస్వామి ఆంధ్రపత్రిక 9-12-56
6. హృద్గీత కృష్ణా పత్రిక
7. హృద్గీత తెలుగు స్వతంత్ర 5-8-55
8. ఆనందలహరి తెలుగు స్వతంత్ర [illegible]-5-56
9. తేజశ్చక్రము - కుందుర్తి నవోదయ 15-10-59
10. అధున స్రవంతి
11. కొందరు మానవతా కవులు – "శతాంకుర"
ముదిగొండ వీరభద్రయ్య 196[illegible]

నాటికలు – నాటకాలు

1. అంగద విజయం
2. శుక్తిమతి రేడియో ప్రసారం
3. సౌభద్రునియాత్ర "
4. తెలుగు ఋతువులు " 23-9-5[illegible]
5. అన్నదమ్ములు "

కథలు

1. పలికించెడివాడు ఆంధ్రపత్రిక 17-3-82

కృతులు – కృతిపతులు

1. హృద్గీత కోయిల్ కందాడై రంగాచార్యులు
2. ఆనందలహరి విశ్వనాథ సత్యనారాయణ
3. తేజశ్చక్రము శ్రీమతి లక్ష్మీనరసమ్మ (రచయిత తల్లి)

4. అధునా — గోపీచంద్

5. ఋతంభర — శ్రీభాష్యం విజయసారథి

6. పాండిచ్చేరి పన్నెండు గీతాలు — శ్రీమాత

7. పాంచాల రాయశతకము

8. శతాంకుర — శ్రీమతి శారద (రచయిత సహచరి)

9. సాహిత్య వివేచన

10. సహృదయ చక్రము — కె.కె. రామానుజాచార్యులు

11. స్తుతి ప్రబంధము — కందుకూరి శివానందమూర్తి

సంపాదకత్వం వహించిన గ్రంధాలు

1. వసు చరిత్ర – 1967
2. చేతనావర్తం – 1 – 1967
3. అగ్నిగర్భ – 1974
4. హిరణ్యగర్భ – 1983
5. విశ్వనాథ వాఙ్మయ సూచిక – 1976
6. దూపాటి వెంకటరమణాచార్యుల జీవిత చరిత్ర – 1987
7. వసుచరిత్ర వైభవము – 1990
8. విశ్వనాథ – [సహసంపాదకత్వం]

పీఠికలు - అభిప్రాయాలు - ఆశీస్సులు

1. వసు చరిత్ర – ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ 1967
2. చేతనావర్తం – మొదటి సంపుటం సాహితీబంధుబృందం, వరంగల్లు 1967
3. తిరునామములు – డా॥ కిడాంబి నర్సింహాచార్యులు 1981
4. అగ్నిగర్భ – జాతీయ సాహిత్య పరిషత్తు 1975
5. ప్రణవ – శ్రీలేఖ సాహితి, వరంగల్లు 1987

6. వరంగల్లు జిల్లా రచయితల వాఙ్మయ జీవిత సూచిక –
టి. శ్రీరంగస్వామి 1987

7. నాయని సుబ్బారావు కృతులు–పరిశీలన –
డా॥ అనుమాండ్ల భూమయ్య 198[illegible]

8. కొరవి గోపరాజు–సాహిత్య విశ్లేషణ –
డా॥ అనుమాండ్ల భూమయ్య 1983

9. వేయిపడగలు ఆధునిక ఇతిహాసం –
డా॥ అనుమాండ్ల భూమయ్య 1982

10. హంస వింశతి విజ్ఞాన సర్వస్వము – డా॥ వెంకటరత్నం 199[illegible]

11. వినగదప్ప పెట్టి వెంగళప్ప – పల్లా రామకోటార్య 1957

12. విశ్వనాథ నవలల్లో స్త్రీ పాత్రలు – శరావతి

13. దాశరథి కవిత్వ హృదయం – చందూరి హైమావతి 1937

14. నాటకరంగం సెమినార్ – సి.కె.యం. కళాశాల

15. కైలాస దర్శనం – పి.వి. మనోహరరావు 1986

16. గిడుగు రామమూర్తి విమర్శనాత్మక పరిశీలన – డా॥ వి. జానకి 1991

17. పుట్టపర్తి నారాయణాచార్యులు – డా॥ వి. రంగాచార్య 199[illegible]

18. భగవాన్ శ్రీ కృష్ణగురువాయూరప్పన్ –
డా॥ ఎ. వై. నారాయణాచార్య 1984

19. విశ్వనాథ ఆర్థిక వ్యవస్థ – డా॥ కె.వి.ఎన్. రాఘవన్ 199[illegible]

20. నా జీవిత సాహిత్యం – కె.టి.యల్. నరసింహాచార్యులు
శ్రీ గోదా గ్రంథమాల, ముసునూరు 1987

21. రాయప్రోలు సౌందర్య దర్శనం – డా॥ కె. యాదగిరి 1989

22. మాలపల్లి విమర్శనాత్మక పరిశీలన –
డా॥ సముద్రాల కృష్ణమాచార్య 1990

23. వందేమాతరం – ముదిగొండ వీరభద్రమూర్తి 1977

24. శ్రీ రామానుజ రామాయణము –
శ్రీ మచ్ఛ్రీరంగం నల్లాన్ చక్రవర్తి రామానుజాచార్యులు 1984

25 శ్రీ రాధికా మనోహరీయ ప్రబంధము –
శ్రీ నల్లదీగ శ్రీనివాసాచార్యులు 1986
[ఇందిరాల, భువనగిరి, నల్లగొండ]

26. ఉదాహరణ (సంస్కృతం) - శ్రీ భాష్యం విజయ సారథి
(ఆంగ్లంలో భూమిక) 1963

27. శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్తుతి రత్నమాలా గద్య ప్రబంధాళ్ళ -
శ్రీ నల్లదీగ శ్రీనివాసాచార్యులు 1990

28. శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహ ప్రభుస్తుతి వైజయన్తి (ద్వితీయ భాగం)
శ్రీ నల్లదీగ శ్రీనివాసాచార్యులు 5/1990

29. యువతీ శతకము - మంథెన ఆండాళు 1991

30. విరహ గోపికము - మంథెన ఆండాళు 1991

కవితలు

1. పుణ్య భూమి — స్రవంతి
2. హోలీహోర — జాగృతి 24-1-78
3. అగ్నియేస్నాప — ఆంధ్రపత్రిక
4. తూర్పుదిశను చీల్చి వచ్చే కిరణం
5. రెండు గీతాలు — నేత
6. సాహిత్యకృతి — స్రవంతి 3/57
7. ఉగాదిపాట — ఆంధ్రజ్యోతి వార పత్రిక 21-3-69
8. దీపారోపణము — తెలుగు దేశం 3/56
9. అమ్మ — స్రవంతి 3/56
10. ఇట్లు కట్టి చూడు — ఆంధ్రప్రదేశ్ 12/59
11. మనసుతల్పులు తెరచి — కాంగ్రెస్ 25-1-65
12. ఎవరెస్టు — స్రవంతి 8/55
13. భావస్థిరాశి — స్రవంతి/AIR 3/59
14. గోదావరి — శోభ 1955-56

15. రసస్వర్గోపహరణము — సారస్వతజ్యోతి 15-8-54

16. జీవితాంతము — ఆర్ట్సు & సైన్సు కళాశాల వరంగల్లు వార్షిక సంచిక 1965-66

17. త్రైవర్ణ్యం

18. మూడు గీతాలు — జనధర్మ ప్లవంగ ఉగాది

19. ఆలోకము — జ్యోతి 4-3-67

20. నాసృతంపరామి – తెలుగు స్వతంత్ర 1-6-55

21. తీరాలు – తెలుగు స్వతంత్ర 30-12-55

22. ఓహో! — స్రవంతి 4/58

23. మృత్యుమూర్తి

24. మరుభూములు — స్వతంత్ర 4-7-59

25. విషమోహ

26. హేజవహర్ — భీమ్‌సేన్ నిర్మల్ అనువాదం విశ్వజ్యోతి 1964

27. ఎదురు చూచుటలు — జాగృతి 16-3-51

28. New Symbol — The Indian PEN
Tr. Adapa Rama Krishna Rao

29. చేతనా వర్తము — నవోదయ 15-9-59

30. ధర్మపతాక — జాగృతి

31. మేలు కొలుపు — తెలుగు విద్యార్థి 10/55

32. గుండెల గుసగుస — పిలుపు 29-10-64

33. నీ కన్నులు — 22-10-54

34. ఉత్పాతం — 10-9-54

35. పచ్చ భాస్వరం — 3-9-54

36. వృద్ధోద్యోగం — 27-8-54

37. అగ్నిశృంఖల — తెలుగు స్వతంత్ర 21-5-54

38. భవిష్యత్తు — 14-5-54

39. తమస్విని — పిలుపు 12-11-54

40. నిన్న—నేడు—రేపు — పిలుపు 19-11-54

41. మృత్యుమూర్తి — జ్యోతి 1954-55
42. తెలుగు తల్లి — పిలుపు 1-10-54
43. నవంబరు ముప్పై — 3-12-54
44. బోనులో సింహం — 10-12-54
45. తనకళ్ళసొంపు — తొలికారు 1955
46. ఏదీ! ఏదీ! — తొలికారు 1955
47. పాలంపేట నృత్యమూర్తి — కృష్ణాపత్రిక 14-[illegible]-55
48. అన్నా! — 8-6-56
49. ఆనంద హేల — స్రవంతి 11/56
50. ఆవాహన — స్రవంతి 10/57
51. తొలి కిరణము — స్రవంతి 10/58
52. రోచిర్వ్యచి — స్రవంతి 11/58
53. వాసనా ప్రకృతి — భారతి 1/55
54. జ్యోతిర్ అవతరణము — భారతి 10/58
55. సాహస్రి మాన్మథము — భారతి 4/59
56. ద్వివచనము — శోభ 56-57
57. తల్లి ఆందము — శోభ 57-58
58. చేరెడు కన్నుల నిండా చెదరిపోని వెన్నెల — కాంగ్రెసు 10/58
59. జగద్ధాత్రి — తెలుగు దేశం
50. తేజశ్చక్రము — జయంతి 12/58
61. జ్వాలామాల — ఆంధ్రపత్రిక 11/56
62. సర్వాయి పాపన్న — కృష్ణాపత్రిక 16-6-56
63. మధుర నిశధి — తెలుగు దేశం 14-10-56
64. మనిషి
65. మధురాక్కర
66. నాందీ గీతాలు — తెలుగు దేశం 12/55
67. నాందీ గీతాలు — తెలుగు దేశం 2-2-56
68. అవతారిక — ఓరుగల్లు గజానన సర్వస్వం సంచిక

69. జలవేణువు — స్రవంతి 1/59

70. స్వావిష్కృతి — జయంతి 7/59

71. ఆనంద మోహిని — స్వతంత్ర 25-5-59

72. ఆశావేది — స్వతంత్ర 19-10-59

73. అమృత — సమోదయ 15-11-59

74. అమృత మయుడు — పోతన పంచ శతీస్మారిక 1982

75. మళ్ళీదిగి రావాలా! — జాగృతి దీపావళి సంచిక 1990

పరిశోధనలు - విద్యార్థులు

(Ph. D.)

1. ఎ. సురేంద్ర కుమార్ – 17, 18 శతాబ్దాల కావ్యాలపై వసుచరిత్ర ప్రభావం
2. జి. వెంకటరత్నం – హంసవింశతి విజ్ఞాన సర్వస్వము
3. కె. నరసింహాచార్య – తిరునామములు–సమగ్ర పరిశీలన
4. ఎ. భూమయ్య – నాయని సుబ్బారావు కృతులు
5. కె. కాత్యాయని – చివరకు మిగిలేది–సామాజిక మనః విశ్లేషణ
6. సి.హెచ్. హైమవతి – దాశరథి కవితా పరిశీలన
7. కె.వి.యన్. రాఘవన్ – వేయిపడగలు సమకాలీనత–సార్వజనీనత
8. సి.హెచ్. శివరావు – విశ్వనాథవారి నవలల్లో పాత్రగ్రూప దృక్పథం
9. ఎ. జానకి – గిడుగు రామమూర్తి విమర్శనాత్మక–పరిశీలన
10. వి. రంగాచార్య – పుట్టపర్తివారి ఖండకావ్యాలు–శివతాండవం పరిశీలన

యం.ఫిల్.

1. ఎ. భూమయ్య – కొరవి గోపరాజు – ఒక విశ్లేషణ
2. పి.హెచ్. శివరావు – ప్రాగ్రూప దృక్పథము – విశ్వనాథవారి పురాణ వైర గ్రంథమాల
3. భాగ్యమ్మ – మాలపల్లి పాత్ర చిత్రణ
4. పి. సుమతీదేవి – నోరి నరసింహశాస్త్రి వాఙ్మయ జీవిత సూచిక
5. డి.వి.ఎన్. చారి – పురాణ వైర గ్రంథమాల–జ్ఞాన విజ్ఞానములు
6. పనం మధుసూదన్ – తెలుగు ఏకాంకికలు
7. లీలాకుమారి – వేంకట పార్వతీశ్వర కవులు వందే మాతరమ్

అదనపు సమాచారం

1) యన్. రామిరెడ్డి - గోపీచంద్ "చీకటి గదులు" పై యం.ఫిల్.

2) దివృశ - చిట్ప్రోలు వెంకటరత్నం గారి వ్యాస సంపుటికి 'సమీక్ష' ముందుమాట

3) సుదర్శనరెడ్డి 'శ్రీ వెంకటేశ్వర చరితం' నకు ముందుమాట

4) జి. బాల శ్రీనివాసమూర్తి - 'తెలుగులో ఆధ్యాత్మిక కావ్యాలు'
అను అంశంతో యం.ఫిల్.
శ్రీ యం. వీరభద్రయ్యగారి పర్యవేక్షణలో
(సుధ, శతాంకుర, ఋతంభర, పాండిచ్చేరి
గీతాలు పన్నెండు)

5) చంద్రశేఖరశాస్త్రి - 'చేతనావర్తకవులు' యం.ఫిల్
శ్రీ జి.వి. సుబ్రహ్మణ్యంగారి ఆధ్వర్యంలో(1986)

6) శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రము - భావసిద్ధి - చైతన్య భారతి
(గోదావరి పుష్కరాల ప్రత్యేక సంచిక 14-8-91)

T. Sri Ranga Swamy

H. No. 5-11-114/4, Vidyaranyapuri, Warangal

Printed Books

Madhura (Freeverse Poetry) 1984
Shikharam (Freeverse Poetry) 1986
Manasa Sancharare... (Freeverse Poetry) 1988
Vipanchi (Essays) 1986
Warangal Zilla rachayithala Vangmaya Jeevitha Suchika 1987
Kovela Suprasannacharyulu Vangmaya Jeevitha Suchika 1991
A life line Sketch of Devulapalli Ramanuja Rao 1991

Unprinted Books

Warangal Nataka Ranga Charitra
Katragadda Kavitha Samalochanam
Kozara to Ekashila (Translation of Yugoslavia Poetry)
Shataka Sahitya Vikasam after 1960's

A Publication of
Srilekha Sahithi, Warangal
Regd. No. 2337/89, Estd. 197[illegible]

Rs. 15/- 1991